TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

– ఎడిటర్ డెస్క్ – 94906 17666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 167 | శుక్రవారం, మే 22, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

# కార్మికుల కనీస వేతనాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం

- తెలంగాణలో కార్మికులకు గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం
- కనీస వేతనాలు భారీగా పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం
- జూన్ 1 నుంచి అమల్లోకి పెంచిన వేతనాలు రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించిన ప్రభుత్వం
- జోన్-1-కార్పొరేషన్లు, జోన్-2
- మున్సిపాల్టీలు , జోన్-3 గ్రామీణం



**హైదరాబాద్ :** రాష్ట్రంలో కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. కార్మికుల కనీస వేతనాల పెంపునకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నివేదిక మేరకు తీసుకున్న నిర్ణయాలను రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగు తుందని ఆయన వెల్లడించారు. జూన్ 1 నుంచి పెంచిన వేతనా లు అమల్లోకి రానున్నాయి. రాష్ట్రాన్ని ప్రభుత్వం మూడు జోన్లుగా విభజించింది.కార్మికుల వేతనాల పెంపు ఇలా : బీఆర్ఎస్? ప్రభుత్వ హయాంలో కార్మికుల కనీస వేతనాలు నిర్ణయించ కపోవడం వల్ల 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కనీస వేతన పెంపుపై ఏర్పా టు చేసిన మంత్రివర్గ ఉపసంఘం అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపి పలు కీలక సిఫార్సులు చేసిందని వివరించారు. కార్మికులు సంతృప్తిగా ఉన్నప్పుడే ఉత్పత్తి బాగుంటుందన్నారు. అన్‌స్కిల్, సెమీ స్కిల్, హైస్కిల్ కేటగిరీలుగా విభజించిందన్నారు. కార్మికుల వేతనాలు నిర్ణయించేందుకు గాను జోన్లను 3 జోన్లుగా విభజించామని తెలిపారు.జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్లు. జోన్-2 మున్సిపాల్టీలు. జోన్-3 కింద గ్రామీణ ప్రాంతాలు ఉంటాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జోన్-1లో అన్‌స్కిల్డ్ కార్మికుల వేతనంను రూ.12,750 నుంచి రూ.16వేలకు, సెమీ స్కిల్డ్ కార్మికుల వేతనం రూ. 13,592 నుంచి రూ.17వేలకు, స్కిల్డ్ కార్మికుల వేతనం రూ.రూ.13,772 నుంచి రూ.18,500 కి, హై స్కిల్డ్ కార్మికులకు సంబంధించి రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచామని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ నెల ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు.విదేశీ ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలి : స్కిల్స్ పెంచుకునేందుకు అవసరమైన ప్రోత్సాహకాలను ఇస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యాలు పెంచుకుంటేనే విదేశాల్లో రూ.2లక్షల వరకు వేతనం ఉంటుందని వివరించారు. ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించలేని చదువులు వ్యర్థమని ఆయన అభిప్రాయపడ్డారు. జర్మనీ, జపాన్, సింగపూర్‌లలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, రాష్ట్ర యువత స్కిల్స్ పెంచుకొని విదేశీ ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల వైట్‌కాలర్ ఉద్యోగాలకే ముప్పు అని బ్లూ కాలర్ ఉద్యోగాలకు ఉండదన్నారు. నైపుణ్యాలు ఉన్న వారు కావాలని విదేశాలు తమను సంప్రదిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు."ఏఐతో కోట్లాది ఉద్యోగాలకు ముప్పు వస్తోంది. జర్మనీ, జపాన్, సింగపూర్‌లో ఎన్నో ఉద్యోగాలు ఉన్నాయి. రాష్ట్ర యువత స్కిల్స్ పెంచుకొని విదేశీ ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలి. ఏఐ వచ్చినా బ్లూకాలర్ ఉద్యోగాలకు ముప్పు ఉండదు. నైపుణ్యాలు ఉన్నవారు కావాలని విదేశాలు మమ్మల్ని సంప్రదిస్తున్నాయి. స్కిల్స్ పెంచుకునేందుకు అవసరమైన ప్రోత్సాహకాలను ఇస్తున్నాం. ఏఐ వచ్చినా బ్లూకాలర్ ఉద్యోగాలకు ముప్పు ఉండదు. నైపుణ్యాలు పెంచుకుంటే విదేశాల్లో రూ.2 లక్షల వరకు వేతనం ఉంటుంది. నైపుణ్యాలు పెంచేందుకు ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేలు ఇస్తున్నాం"- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిగత ప్రభుత్వ హయాంలో హయాంలో కనీస వేతన సవరణ చేయలేదు : బీఆర్ఎస్ హయాంలో కనీస వేతన సవరణ చేయలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కార్మికులు సంతృప్తిగా ఉన్నపుడు మాత్రమే ఉత్పత్తి బాగుంటుందని అభిప్రాయపడ్డారు. వేతనాల సవరణకు సీఎం రేవంత్ రెడ్డి ఒక కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని వివరించారు. కనీస వేతన సవరణ ప్రభావం 1.11 కోట్ల మందిపై ఉంటుందని తెలిపారు.

# తెలంగాణలో గోవధపై

## మండిపడిన టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు



**హైదరాబాద్:** తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనకు గురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపిం చారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబా ద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగు తోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందువుల మనోభావా లను దెబ్బతీసేలా గోవధ జరుగుతోందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.గోమాత రక్షణ కోసం శాంతియుతంగా పనిచేస్తున్న గోరక్షకులు, బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. గోరక్షకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించు కోవాలని, అరెస్టు చేసిన కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తం గా ఉద్యమం చేపడతామని హెచ్చ రించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించారు. గోవధకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పోలీసులు పక్షపాత ధోరణిని విడిచిపెట్టి చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. గోమాత హిందువుల జీవన విధా నంలో పవిత్రమైన భాగమని, పండుగల పేరుతో గోవధ చేస్తే సహించబోమని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే శక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో గోవధ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన తమ కార్యకర్తలను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# అశ్విని వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి భేటీ


## తెలంగాణ రైల్వే ప్రాజెక్టులపై చర్చ



**ఢిల్లీ, మే 21 :** కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణ లో రైల్వేప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ తదితర ప్రాజెక్టులపై మాట్లాడా రు. ఈ సమావేశంలో తెలంగాణలోని 42 ప్రధాన రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు సంబంధించి వివరంగా చర్చించారు. హైదరా బాద్ నగరంతో పాటుగా, చుట్టుపక్కల ప్రాంతా ల ప్రయాణికులకు కీలకమైన రవాణా సౌకర్యం గా ఉన్న విషయంపై మాట్లాడారు. ట్రైమింగ్స్ రెగ్యులరైజేషన్, సౌకర్యాలను మరింత మెరుగుపరిచేలా చొరవ తీసుకోవాలని తాను కోరానని.. దీనికి కేంద్ర రైల్వేమంత్రి సానుకూల ంగా స్పందించారని కిషన్ రెడ్డి పేర్కొన్నా రు.అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహి ంచి తదనుగుణంగా మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, హైస్పీడ్ రైల్ కారిడార్ పనుల పురోగతి తదితర అంశాలు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వ ంలో తెలంగాణలో రైల్వేల అభివృద్ధి విషయ ంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోందని వెల్లడించారు. రానున్న రోజు ల్లోనూ రైల్వేనెట్‌వర్క్ పెంచడం, ప్రజలకు సౌక ర్యాల అభివృద్ధిలో పూర్తి సహకారం ఉంటు ందని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

## కంటైనర్‌లో చెలరేగిన మంటలు

### - కాలి బూడిదైన 8 కొత్త కార్లు




**హైదరాబాద్ :** అసలే వేసవి కాలం. వీటికి తోడు అగ్ని ప్రమాద ఘటనలు. ఎప్పుడు, ఎక్కడ నిప్పు రాజుకుంటుందో తెలియని పరిస్థితి. ఉన్నట్టుండి మంటలు చెలరేగి, భారీగా ఆస్తి నష్టం వాటిల్లుతోంది. కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టమూ సంభవిస్తోంది. హైదరాబాద్‌లో ఇటీవల కాలంలో జరుగు తున్న వరుస ఘటనలే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.మెదక్ జిల్లా తూప్రాన్ శివారులో కంటైనర్‌లో మంటలు చెలరేగా యి. ఈ ఘటనలో అందులో ఉన్న 8 కొత్త కార్లు దగ్ధమయ్యాయి. కంటైనర్ కామారెడ్డి వైపు నుంచి హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# కార్యకర్తే అధినేత

## స్త్రీ శక్తి థీమ్‌తో మహానాడు నిర్వహించేందుకు పొలిట్ బ్యూరో నిర్ణయం

**అమరావతి:** తెలుగుదేశం మహానాడును ఈసారి "స్త్రీ శక్తి" థీమ్‌తో నిర్వహించాలని పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయించారు. సంప్రదాయ ఓటు బ్యాంకును కాపాడుకుంటూ, పార్టీ వెన్నుదన్నైన బీసీలకు భరోసా ఇచ్చేలా మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తే అధినేత అనేది ప్రతిబింబించేలా శ్రేణులందరినీ భాగస్వాములను చేస్తూ, సరికొత్త ఉత్సాహంతో ఈ వేడుకను పండుగలా నిర్వహిద్దామని పిలుపు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో "మహానాడు-2026" నిర్వహణ ప్రధాన అజెండాగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈసారి "స్త్రీ శక్తి" ప్రధాన థీమ్‌గా 2026 మహానాడును నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు మహిళా సంక్షేమం, సాధికారత కోసం దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా టీడీపీ చేపట్టిన విప్లవాత్మక పథకాలపై ఈ వేదికగా విస్తృతంగా చర్చించనున్నారు."కార్యకర్తే పార్టీకి అసలైన అధినేత" : ప్రభుత్వ పథకాల రూపకల్పనలో మహిళల భాగస్వామ్యానికి ఇస్తున్న ప్రాధాన్యతను ప్రజలందరికీ అర్థమయ్యేలా చాటిచెప్పాలని చంద్రబాబు స్పష్టం చేశారు. "కార్యకర్తే పార్టీకి అసలైన అధినేత" అనే బలమైన సందేశం ఈ మహానాడు వేదికగా ప్రతి ఒక్కరికీ చేరాలని దిశానిర్దేశం చేశారు.



డిజిటల్, భౌతిక రూపాల కలయికతో హైబ్రిడ్ విధానంలో ఈ ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రోజువారీ సమయపాలనకు పెద్దపీట వేస్తూ, రెండు రోజుల పాటు ఉదయం 9 గంటలకే మహానాడు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. క్షేత్రస్థాయి శ్రేణులను ఉత్తేజితం చేస్తూ ఒక్కరినీ ఈ వేడుకలో భాగస్వాములను చేయాలని అధినేత ఆదేశించారు.

## తెలంగాణలో మే 25 నుంచి

# 'మహిళా వారోత్సవాలు'



**హైదరాబాద్, మే 21:** మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచ రణ రూపొందించింది. మే 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'మహిళా వారోత్సవా లు' నిర్వహించనుంది. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వారోత్సవాలు జరుగ నున్నాయి. గ్రామీణ మహిళలు, ఎస్‌హెచ్‌జీ, యువతులు, బాలికలకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సందర్భంగా జీవనోపాధి యూనిట్లు, రుణమేళాలు, అవగా హన సదస్సు లను నిర్వహించనున్నారు. మే 29న హైదరా బాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇంక్యుబేటర్ కార్యక్రమం ప్రారంభం కానుంది. మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్స హించే దిశగా ఈ కార్యక్రమం జరగనుంది. ఎస్‌హెచ్‌జీ మహిళలతో 450 ఆర్టీసీ బస్సుల ఫ్లాగ్ ఆఫ్, 0.5 మెగావాట్ సౌర విద్యుత్ ప్లాం ట్ల ప్రారంభం, మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు, వడ్డీలేని లోన్లు విడుదల వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. టీనేజ్ బాలికల తో మాక్ పార్లమెంట్ నిర్వహణ, మహిళా సంఘ భవనాలు, గోదాములకు శంకుస్థాప నలు, కోళ్ల పెంపకం, సూక్ష్మ పరిశ్రమల యూ నిట్ల గ్రౌండింగ్ వంటి కార్యక్రమాలు కూడా జరగనున్నాయి. దివ్యాంగులకు బ్యాటరీ వాహ నాల పంపిణీ, తేనెటీగల పెంపకం, బయో ఇన్‌పుట్ సెంటర్ల ఏర్పాటు, మహిళల భద్రత కోసం ప్రత్యేక వింగ్ కార్యక్రమాలు, టీనేజ్ బాలికలకు సైకిళ్ల పంపిణీ, ఆరోగ్య శిబిరాలు, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. వారోత్సవాల్లో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనున్నారు. మహిళలను ఆర్థిక శక్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీతక్కమహిళా సంఘాలను గ్రామీణ ఆర్థిక శక్తులుగా తీర్చి దిద్దడమే లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ వారోత్సవాల ద్వారా మహిళలు ఆర్థిక ంగా, సామాజికంగా సాధికారత సాధించడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి తెలిపారు.

### పశ్చిమాసియా సంక్షోభ ప్రభావాలపై

# కేంద్ర కేబినెట్ కీలక చర్చ



**ఢిల్లీ, మే 21 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ (అధ్యక్షతన (గురువారం) సాయంత్రం 5 గంటలకు కేంద్ర మంత్రిమండలి సమావేశం ప్రారంభమైంది. అయితే, 11 నెలల తర్వాత కేంద్ర కేబినెట్ సమావేశమైంది. జూన్ 9వ తేదీకి మోదీ ప్రభుత్వం రెండేళ్ల పూర్తి చేసుకుంటున్న విషయం తెలిసిందే. కేంద్ర కేబినెట్ సమావేశంలో ప్రధానంగా దేశంలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, అంతర్జా తీయ పరిణామాలపై విస్తృతంగా చర్చిస్తునా న్రు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్షిస్తున్నారు. ముఖ్యంగా ప్రజలకు చేరుతున్న సేవలు, వివిధ పథకాల అమలు స్థితి, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల ప్రభావంపై మంత్రులతో ప్రధాని మోదీ మాట్లాడుతున్నారు. అలాగే దేశవ్యాప్తంగా కొనసాగుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతిపై కూడా సమీక్షించను న్నారు.రహదారులు, రైల్వేలు, పోర్టులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లు వంటి కీలక ప్రాజెక్టుల అమలు వేగం, పెట్టుబడుల పరిస్థితి, భవిష్యత్తు కార్యాచరణపై మంత్రివర్గంతో ప్రధాని చర్చించనున్నారు. అంతర్జాతీయంగా ఉద్రిక్తతల కు దారితీస్తున్న పశ్చిమాసియా సంక్షోభంపై కూడా ఈ సమావే శంలో ప్రధానంగా చర్చిస్తున్నారు. తమ శాఖల కు సంబంధించిన పురోగతి నివేదికలను ప్రధాని ముందు ఉంచినట్లు సమాచారం. ఈ సమావేశంలో భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలు, పెట్టుబడుల ప్రోత్సాహం, ఆర్థిక వృద్ధి, సంక్షేమ కార్యక్రమాల మరింత సమర్థవంతమైన అమలు పై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

### దేశానికి సాంకేతికతను పరిచయం చేసిన

# నేత రాజీవ్ గాంధీ



**హైదరాబాద్, మే 21:** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశానికి సాంకేతికతను పరిచయం చేసి ప్రపంచంలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చిన మహనీయుడన్నారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసు కెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని చెప్పుకొచ్చారు.సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబ ంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు.మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాల నుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ వడ్ల తూకం, రవాణా పై ఆరా తీసిన ఎస్పీ రైతు పండించిన ప్రతి గింజ అమ్ముకొనే వరకు తోడుగా ఉంటాం ఎటువంటి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడి



**ములుగు జిల్లా (ప్రతినిధి) నమస్తే భారత్** గురువారం ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ ఏటూరునాగారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ రైతులను వారు యొక్క సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. వడ్ల తూకం గురించి, వాటి రవాణా కోసం అందుబాటులో ఉన్న వాహనాల గురించి విచారిస్తూ, వడ్ల తూకంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వెంటనే తమకు తెలియజేయాలని అట్టి వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా పండించిన వడ్లను రవాణా చేయుటకు తగినన్ని వాహనాలను ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. రైతులు వారు పండించిన ప్రతి గింజను అమ్ముకునే వరకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని వారికి కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో ఏటూరు నాగారం ఏఎస్పీ మనన్ భట్, ములుగు డిఎస్పీ రవీందర్, ఎస్పీ ఇన్స్పెక్టర్ శంకర్, ఏటూరు నాగారం సిఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మరుపురాని మహానేత నారాయణ రెడ్డి...

**●తెలంగాణలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించిన వైసిపి నేత చక్క శ్రీను**

**తుగ్గలి మే 21(నమస్తే భారత్):-** పేదల గుండెల్లో చెరుకులపాడు నారాయణరెడ్డి చెరగని ముద్రవేశారని వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు చక్క శ్రీను అన్నారు. గురువారం తెలంగాణలో 9వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలు మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చక్క శ్రీను మాట్లాడుతూ చెరుకులపాడు నారాయణరెడ్డి అలుపెరుగని ప్రజా నేత, పేదల పెన్నిధి, ప్రజా సమస్యల పరిష్కారమే జీవిత ధ్యేయంగా చివరి శ్వాస వరకు నిరంతరం పోరాడారని అయన పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయని చక్క శ్రీను



కొనియాడారు. చెరుకులపాడు నారాయణరెడ్డి ఆశయాలను నెరవేర్చే బాధ్యత వైసిపి కార్యకర్తలదేయని ఆయన వెల్లడించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

## 'నీట్' పేపర్ లీకవ్వలే.. కొన్ని ప్రశ్నలే బయటకొచ్చాయి..!




'నీట్' యూజీ ప్రశ్నప్రత్రం లీకేజీపై విమర్శలు వస్తున్న వేళ ఎన్టీఏ (NTA) అధికారులు తమ తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు. నీట్ పేపర్ లీకవ్వలేదని, కొన్ని ప్రశ్నలు మాత్రమే బయటకు వచ్చాయని పార్లమెంటరీ స్థాయి కమిటీకి స్పష్టం చేశారు. అందరూ అనుకుంటున్నట్టుగా మే 3వ తేదీన జరిగిన నీట్ యూజీ పరీక్ష పేపర్ పూర్తిగా లీకవ్వలేదని, కొన్ని ప్రశ్నలు మాత్రమే లీకయ్యాయని ఎన్టీఏ చీఫ్ అభిషేక్ సింగ్(Abhishek Singh) పార్లమెంటరీ కమిటీకి తెలిపారు. వైద్య విద్యలో ప్రవేశాల కోసం మే 3న నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. లీకేజీ వ్యవహారంలో పరీక్షకు హాజరైన 22 లక్షల మంది విద్యార్థులు కంగుతిన్నారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పార్లమెంటరీ స్థాయి కమిటీ ఎన్టీఏ అధికారులను ప్రశ్నించగా వారు పేపర్ పూర్తిగా లీకవ్వలేదని, కొన్ని ప్రశ్నలే బయటకు వచ్చాయని వివరించారు. 'నీట్ పరీక్షలో కొన్ని అవకతవకలు జరిగాయి. అంతేతప్ప పూర్తిగా ప్రశ్నపత్రం లీకవ్వలేదు. నీట్ పరీక్షను లీకేజీకి ఆస్కారమివ్వకుండా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నాం. పేపర్ బయటకు రావడాన్ని ఏ మాత్రం సహించని కారణంగానే పరీక్షను రద్దు చేశాం' అని ఎన్టీఏ అధ్యక్షుడు అభిషేక్ సింగ్, ఉన్నత విద్యాశాఖ సెక్రటరీ వినీత్ జోషి పార్లమెంటరీ కమిటీకి వెల్లడించారు. నీట్ పరీక్షను తిరిగి జూన్ 21న నిర్వహిస్తున్నట్టు ఎన్టీఏ ఇదివరకే ప్రకటించింది.

**సూత్రధారి సహా పలువురి అరెస్ట్**

నీట్ లీకేజీపై విచారణ చేపట్టిన కేంద్ర దర్యాప్తు సంస్థ సూత్రధారులు సహా పలువురిని అరెస్ట్ చేసింది. లీకేజీతో సంబంధమున్న ప్రొఫెసర్ మనీషా గురునాథ్ మంధరే, శివరాజ్ మొటెగావ్కర్, రసాయనశాస్త్ర ప్రొఫెసర్ పీవీ కులకర్ణి, మనోజ్ శిరురే(పిడియాట్రిషియన్)తో పాటు.. మనీషా వాగ్మరేను సైతం సీబీఐ అదుపులోకి తీసుకుంది. అలానే.. ఢిల్లీ, జైపూర్, గురుగ్రామ్, నాశిక్‌లో పలువురిని అరెస్ట్ చేసింది.

## డిజిటల్ సభ్యత్వంపై కేసీఆర్ నజర్.. నియోజకవర్గాల వారీగా ఇంఛార్జిల నియామకం..!



**రాజన్న సిరిసిల్ల, మే 21 (నమస్తే తెలంగాణ):** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని ఈసారి డిజిటల్ విధానంలో నమోదు చేయాలని నిర్ణయించిన అధినేత కేసీఆర్(KCR) ఆ దిశగా దృష్టి సారించారు. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియోజకవర్గాల్లో డిజిటల్ సభ్యత్వ నమోదుపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తుండగా.. కేసీఆర్ ఇంఛార్జిలను నియమించారు. డిజిటల్ సభ్యత్వ నమోదును వేగవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఇంఛార్జిలకు బాధ్యతలు అప్పగించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గానికి కరీంనగర్ మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జ్ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్‌లను కేసీఆర్ నియమించారు. తమను ఇంచార్జిలుగా తీసుకున్నందుకు ఉమ, ప్రవీణ్‌లు కేసీఆర్, కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**కరీంనగర్ ఇంఛార్జిగా కొండూరు**

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన న్యాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావును కరీంనగర్ నియోజకవర్గానికి సభ్యత్వ నమోదు ఇంఛార్జ్ గా కేసీఆర్ నియమించారు. బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను నిజామాబాద్ జిల్లాలోని భాన్సువాడ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంఛార్జీగా ఎంపికయ్యారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన కొండూరు, ఆగయ్యలను పార్టీ సభ్యత్వ నమోదు ఇంఛార్జిలుగా నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శాంసన్ గోల్డెన్ డక్.. చెన్నైని చావుదెబ్బ కొట్టిన సిరాజ్..!



ప్లే ఆఫ్స్‌పై ఆశలు పెట్టుకున్న చెన్నై సూపర్ కింగ్స్‌ను సిరాజ్(3-26) ఆదిలోనే చావు దెబ్బతీశాడు. 230 పరుగుల భారీ ఛేదనకు దిగిన సీఎస్కే బ్యాటర్ల భరతం పడుతూ తొలి ఓవర్లోనే డేంజరస్ సంజూ శాంసన్(0)ను గోలట?న్ డక్‌గా ఔట్ చేశాడు మియా భాయ్. తొలి ఓవర్లోనే శాంసన్‌ను ఔట్ చేసి చెన్నైకి షాకిచ్చిన సిరాజ్.. ఆ తర్వాతి ఓవర్లోనూ రెచ్చిపోతూ రెండు వికెటతో సీఎస్కే టాపార్డర్‌ను కూల్చాడు. రుతురాజ్ గైక్వాడ్(16), ఈ సీజన్‌లో వేగవంతమైన అర్ధ శతకంతో రికార్డు నెలకొల్పిన ఉర్విల్ పటేల్(0)ను వెనక్కి పంపిన సిరాజ్ మూడో వికెట్‌తో చెన్నైని పీకల్లోతు కష్టాల్లో నెట్టాడు. కొత్త బంతితో సిరాజ్ బెంబేలెత్తించగా 29 పరుగులకే చెన్నై ప్రధాన ఆటగాళ్లు పెవిలియన్ చేరారు.

### అదుపుతప్పి 500 అడుగుల లోయలోపడ్డ కారు.. ఐదుగురు దుర్మరణం..!




కారు అదుపుతప్పి 500 అడుగుల లోతైన లోయలో పడటంతో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. ఉత్తరాఖండ్ (Uttarakhand) లోని నైనిటాల్ (Nainital) లో కైంచీ ధామ్ (Kainchi Dham) ఆలయానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. కారు సానటోరియం-రాటిఘాట్ (Sanatorium-Ratighat) బైపాస్ రోడ్డుపై వెళ్తుండగా అదుపుతప్పి 500 అడుగుల లోతు లోయలోపడింది. ఈ ఘటనలో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. వారిలో నలుగురు ఒకే కుటుంబానికి చెందిన వారు కాగా.. మరొకరు వాహనం డ్రైవర్ ఉన్నారు. కతిమా ఏరియాకు చెందిన భూపేంద్ర సింగ్ చుఫాల్ అనే 48 ఏళ్ల వ్యక్తి తన భార్య సీమా కైదా చుఫాల్ (45), కుమారులు వాసు చుఫాల్ (19), రవి చుఫాల్ (12) తో కలిసి నైనిటాల్ జిల్లాలోని కైంచి ధామ్ ఆలయానికి బయలుదేరారు. కైంచి ధామ్ సమీపానికి చేరుకున్న తర్వాత సానటోరియం-రాటిఘాట్ బైపాస్‌లో వెళుతుండగా దైలా గ్రామం వద్ద కారు అదుపుతప్పి లోయలోపడింది. ఈ ప్రమాదంలో భూపేంద్ర సింగ్ కుటుంబానికి చెందిన నలుగురితోపాటు లక్నోకు చెందిన డ్రైవర్ అనూజ్‌కుమార్ మిశ్రా కూడా మరణించాడు.

### ఐదో హాఫ్ సెంచరీతో మెరిసిన గిల్.. భారీ స్కోర్ దిశగా గుజరాత్..!



లీగ్ దశ చివరి మ్యాచ్‌లో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(50 నాటౌట్) అర్ధ శతకంతో కదం తొక్కాడు. తొలి ఓవర్ నుంచి చెన్నై బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్న గిల్ సిక్సర్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకన్నాడు. ఫ్రంట్‌ఫుట్ షాట్లతో అలరించిన గిల్.. మిడ్ వికెట్‌లో భారీ సిక్సర్ బాది ఈ సీజన్‌లో ఐదో ఫిఫ్టీ నమోదు చేశాడు. మరో ఎండ్‌లో సుదర్శన్ సైతం దూకుడుగా ఆడడంతో గుజరాత్ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. 7 ఓవర్లకు స్కోర్.. 78. చావోరేవో పోరులో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లు తేలిపోతున్నారు. అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్ల దూకుడుకు అడ్డుకట్ట వేయలేక భారీగా పరుగులు సమర్పించుకున్నారు. తొలి ఓవర్లో ఒకటే ఫోర్ వచ్చినా.. స్పెన్సర్ బౌలింగ్‌లో శుభ్‌మన్ గిల్(50 నాటౌట్) రెండు ఫోర్లతో చెలరేగాడు. సాయి సుదర్శన్(22నాటౌట్) జతగా గిల్ ఎడాపెడా దంచేసి 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్నాడు. వీరిద్దరి దూకుడుతో ఏడు ఓవర్లకు గుజరాత్ అజేయంగా 78 రన్స్ కొట్టింది.

# విదేశాల్లో భారతీయ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు బలమైన మద్దతు వ్యవస్థల కోసం పిలుపు

విదేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లే భారతీయ విద్యార్థులు పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అనేక మంది విద్యార్థులు ఇమ్మిగ్రేషన్ సమస్యలు, న్యాయపరమైన అంశాలు, చదువు కొనసాగింపు, సరైన మార్గదర్శకత లేకపోవడం వంటి అనుకోని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీని వల్ల వారి విద్య మరియు భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. ఎందుకంటే చాలా మంది విద్యార్థులు విద్యా రుణాలు తీసుకుని, కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో విదేశాలకు వెళ్తున్నారు. అయితే విదేశాలకు చేరుకున్న తర్వాత వారు ఈ క్రింది సమస్యలను ఎదుర్కొంటున్నారు: భాషా సమస్యలు సరైన మార్గదర్శకత లేకపోవడం పరిమిత మద్దతు వ్యవస్థలు సాంస్కృతిక అనుసరణలో ఇబ్బందులు న్యాయపరమైన మరియు ఇమ్మిగ్రేషన్ సమస్యలు విద్యారుణాల కారణంగా ఆర్థిక ఒత్తిడి సరైన సహాయం మరియు మద్దతు వ్యవస్థలు లేకపోవడంతో విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు మరియు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు. షేక్ చంద్ పాషా సమస్యను ప్రస్తావించారు ఎన్ఆర్ఐ సెల్ టీపీసీసీ కన్వీనర్ షేక్ చంద్ పాషా ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులకు బలమైన మద్దతు వ్యవస్థలు అవసరమని ఆయన పేర్కొన్నారు. అవగాహన లోపం మరియు సరైన మద్దతు లేకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు తనను సంప్రదించవచ్చని ఆయన హామీ ఇచ్చారు. అధికారులకు సమస్యను తెలియజేస్తున్నారు ఈ విషయంపై షేక్ చంద్ పాషా ఢిల్లీలోని విదేశాంగ మంత్రిత్వ శాఖకు అధికారిక సమాచారం ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈ విషయంపై జోక్యం చేసుకుని ప్రభావిత విద్యార్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్ మరియు మాజీ నిజామాబాద్ ఎంపీ మధు గౌడ్ యాస్కీ, రాజ్యసభ సభ్యుడు మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ కె.ఆర్. సురేష్ రెడ్డిని కూడా ఈ అంశాన్ని ప్రస్తావించి విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులకు బలమైన మద్దతు వ్యవస్థలు ఏర్పరచాలని కోరారు. అదనంగా మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్‌ను కూడా ఈ అంశాన్ని తగిన స్థాయిలో ప్రస్తావించాలని కోరారు. ఇంకా అన్ని ఎంపీలు ఈ అంశాన్ని ప్రస్తావించి విదేశాల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులకు మద్దతు ఇవ్వాలని షేక్ చంద్ పాషా విజ్ఞప్తి చేశారు. విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు భద్రంగా ఉండాలని, అనుకోని సమస్యల కారణంగా వారి భవిష్యత్తు ప్రభావితం కాకూడదని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాయ సహాయం విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు షేక్ చంద్ పాషా ద్వారా సహాయం పొందవచ్చు. ఆయన కార్యాలయం ద్వారా విద్యార్థులకు న్యాయ సలహా, సరైన మార్గదర్శకత మరియు అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. సంబంధిత అధికారుల వద్ద సమస్యలను ప్రస్తావించడంలో కూడా సహాయం అందిస్తామని చెప్పారు. సహాయం కోసం సంప్రదించండి: షేక్ చంద్ పాషా (ఎన్ఆర్ఐ సెల్ టీపీసీసీ కన్వీనర్) 9199493 21330 జగిత్యాల.

## ఈరోజు కోరుట్ల సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ సమావేశంలో సిఐ వివరాలు తెలుపుతూ తేదీ 17/5 2026, రోజున తమ్మిశెట్టి శ్రీను తీ/శీ మాదాపూర్ చేసిన ఫిర్యాదు



తాను తన కుటుంబ సభ్యులతో యుక్తంగా తన స్వగ్రామమైన ప్రకాశం జిల్లాకు పెళ్ళికి వెళ్లి తిరిగి 17వ తారీకు రోజున ఇంటికి వచ్చి చూసుకోగా తాను ఉంటున్న ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో దాచిపెట్టుకున్న 4 లక్షల రూపాయల డబ్బులు ఒక 20 వేల రూపాయల cell phoneని ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగిలించుకుని పోయారు అని చెప్పి ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేయడం జరిగింది . అట్టి కేసును దర్యాప్తు స్వీకరించిన సిఐ కే. లక్ష్మీనారాయణ ఒక బృందాన్ని ఎస్సై కోరుట్ల వీ. చిరంజీవి మరియు ఇద్దరు కానిస్టేబుల్ తో ఏర్పాటు చేసి దాదాపు 48 గంటలు నిర్విరామంగా శ్రమించి నాగర్ కర్నూల్ వ్యక్తిగా గుర్తించి నిందితుని పట్టుకోవడం జరిగింది. నిశీదితుడు గతంలో ఫిర్యాదు తమ్మిశెట్టి శ్రీను దగ్గర పనిచేసినటువంటి వ్యక్తిగా గుర్తించడం అయినది. నిందితుడు తన స్నేహితుడు వారం రోజుల క్రితం బైకు కొన్నాడని తాను కూడా ఎలాగైనా బైక్ కొనాలని ఉద్దేశించుకుని జల్సాల కోసం బైకు కోసం ఈ దొంగతనం చేసినట్లుగా గుర్తించడం అయినది. నిందితుని పట్టుకొని ఈరోజు దగ్గర నుంచి దొంగిలించిన డబ్బులతో కొన్న 1,65,000 విలువైన బైక్ తర్వాత 1,80,000 నెట్ కాష్ ను ఒక సెల్ ఫోను స్వాధీనపరచుకొని నిందితుడిని జైలుకి పంపించడం జరిగింది. ఇట్టి కేసులోచాక చక్యంగా పని చేసిన పురుషోత్తం, గట్టు శ్రీనులను DSP రాములు కాష్ రివార్డ్‌తో అభినందించి. కేసును చెందించడంలో కష్టపడినా CI లక్ష్మినారాయణ, SI చిరంజీవిని అభినందిచారు నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు: Yamaha MT -15, బైక్ (worth:165000) మరియు 180000 కాష్ 20000 worth కలిగిన cell phone .. నిశీధితిడు : మైనర్

# న్యాయపోరాటానికి సిద్ధమైన సెంట్రింగ్ కార్మికులు.. ఇందిరా పార్క్ వేదికగా మహాధర్నా!




**హైదరాబాద్:** సెంట్రింగ్ కార్మికుల న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22, 23 తేదీలలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద చేపట్టనున్న ధర్నాలో కార్మికులందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రేటర్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు సామ పరశురాం రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఎల్బీనగర్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో సంఘం సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని సెంట్రింగ్ కాంట్రాక్టర్లు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పనులు చేపడుతున్నప్పటికీ, గిట్టుబాటు ధర లేక తీవ్ర ఆర్థిక నష్టాల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తమ సమస్యల సాధన కోసం ఈనెల 16వ తేదీ నుండి సెంట్రింగ్ పనులను బంద్ చేసి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వంకార్మికులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందడం లేదని, సెంట్రింగ్ మెటీరియల్ కొనుగోలు చేసేటప్పుడు ప్రైవేట్ ఫైనాన్షియర్లను ఆశ్రయించాల్సి రావడంతో వడ్డీ భారం ఎక్కువ అవుతోందని పరశురాం రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సంక్షేమాన్ని గుర్తించి, సబ్సిడీ రుణాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖ కూడా అసంఘటిత కార్మికులైన తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిర్మాణాల వద్ద జీహెచ్ఎంసీ అధికారుల నుండి కూడా వివక్షకు గురై నష్టపోతున్నామని, భవన నిర్మాణదారులు, బిల్డర్లు, మేస్త్రీల మధ్య పోటీ వల్ల సెంట్రింగ్ కార్మికులకు సరైన ఆదాయం రాక వారి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సెంట్రింగ్ కార్మికులను కాపాడాలని వేడుకున్నారు. ఈనెల 22, 23 (శుక్ర, శనివారాలు) తేదీల్లో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే ఈ నిరసన కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు హాజరై మద్దతు తెలపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో దిల్సుఖ్‌నగర్ జోన్ చైర్మన్ చనగల అర్జున్ గౌడ్, అసోసియేషన్ అధ్యక్షుడు సామ పరశురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే గణేష్, కోశాధికారి దశరథ్, ముఖ్య సలహాదారు టీ పాపారావు, నాయకులు అశోక్, ఎం. నర్సింగరావు, బాలు, ఉపాధ్యక్షులు మేకల రాంబాబు, బి. రవి, సంయుక్త కార్యదర్శి పి. దస్తగిరి, సి.ఎస్. జంగయ్య, కాశన్న, ప్రచార కార్యదర్శి శివ, ఎం. రాంబాబు, బీరప్ప మరియు దిల్సుఖ్‌నగర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దాహంతో అల్లాడిన కోతి బస్సును ఆపింది.. ఆ తర్వాత ఏం జరిగిందంటే?

**ముంబై:** మండే ఎండలకు ఒక కోతి దాహంతో అల్లాడిపోయింది. తాగు నీరు కోసం ఏకంగా ఒక బస్సును ఆపింది. దాని దీన పరిస్థితికి ప్రయాణికులు చలించిపోయారు. తమ బాటిల్‌లోని నీటిని ఆ కోతికి తాగించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. (Thirsty Monkey Stops Bus) మహారాష్ట్రలోని యవత్మల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో వాషిమ్ నుంచి పుసాద్ వెళ్తున్న మహారాష్ట్ర స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఎంఎస్ ఆర్టీసీ) బస్సు అటవీ ప్రాంతమైన ఖండాలా ఘాట్ వద్దకు చేరుకున్నది. కాగా, ఒక కోతి అకస్మాత్తుగా రోడ్డుపైకి పరిగెత్తుకు వచ్చింది. సరిగ్గా బస్సు ముందు నిల్చొన్నది. గమనించిన డ్రైవర్ ఆ బస్సును ఆపాడు. డ్రైవర్, ప్రయాణికులు ఆ కోతిని రోడ్డు పక్కకు తరిమేందుకు ప్రయత్నించారు. అయితే ఆ కోతి అక్కడి నుంచి కదలలేదు. మరోవైపు తీవ్ర ఎండ వేడిమి వల్ల ఆ కోతి ఇబ్బంది పడుతున్నట్లు కొందరు వ్యక్తులు గ్రహించారు. అది దాహంతో అల్లాడిపోతున్నట్లు భావించారు. ఒక వ్యక్తి బాటిల్‌లోని నీటిని అందించగా ఆ కోతి తాగింది. అయితే క్షణాల్లోనే మరికొన్ని కోతులు కూడా అక్కడకు వచ్చాయి. ఆ బస్సును చుట్టుముట్టాయి. దీంతో కొందరు ప్రయాణికులు వాటర్ బాటిల్స్ ద్వారా నీటిని అందించారు. తాగు నీటి కోసం ఆ కోతులు విలవిలలాడటాన్ని బస్సులోని వారు గమనించి భావోద్వేగం చెందారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# రైతులు చనిపోయినా పట్టించుకోని ప్రభుత్వం : మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

మెదక్ : రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ డిప్యూటీ స్పీకర్ యం . పద్మ దేవేందర్ రెడ్డి విమర్శించారు. శంకరంపేట్ మండలం అంబాజీపేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపానికి గురైన రైతు రాజయ్య ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. ముందుగానే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించి ఉంటే రాజయ్య ప్రాణాలు నిలిచేవని అన్నారు. ధాన్యం డబ్బులు వస్తే రైతు అప్పులు తీర్చుకునేవాడని, రాజయ్య మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని మండిపడ్డారు. వడ్లు కొనుగోలు చేసి సమయానికి మిల్లులకు తరలించక పోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు కనీసం సమీక్ష సమావేశాలు నిర్వహించి ఎంత ధాన్యం కొనుగోలు అయింది, ఇంకా ఎంత నిల్వలో ఉంది, ఎన్ని లారీలు అవసరమో తెలుసుకోవడంలో కూడా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ శంకరంపేట్ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, గవ్వలపల్లి సర్పంచ్ సిద్ధిరాములు, మాజీ వైస్ ఎంపీపీ సత్య గౌడ్, మాజీ సర్పంచులు పోచయ్య, దయానంద్, నాయకులు ప్రభాకర్, పడాల



శ్రీనివాస్, మహేష్, కొమురయ్య, మల్లుపల్లి సర్పంచ్ నరేష్,రైతులు తదితరులు ఉన్నారు.

# రైతు రాజయ్య మృతికి ప్రభుత్వమే కారణం : పద్మా దేవేందర్ రెడ్డి



శంకరంపేట్ : రైతు రాజయ్య మృతి బాధాకరమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. శంకరంపేట్ మండలం అంబాజీపేట గ్రామానికి చెందిన రైతు రాజయ్య వడ్లు కొనుగోలు కాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పద్మా దేవేందర్ రెడ్డి గురువారం మండల నాయకులతో కలిసి గ్రామానికి చేరుకొని రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం మెదక్ జిల్లా ఆస్పత్రి మార్చురీ గదిలో ఉన్న రాజయ్య మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వడ్లు కొనుగోలు కాకపోవడం, అప్పులు ఎలా తీర్చాలో తెలియక రాజయ్య తీవ్ర ఆవేదనకు గురై ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు.

రైతుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రాజయ్య మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మెదక్ జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, నాయకులు ప్రభాకర్, పడాల శ్రీనివాస్, మల్లుపల్లి సర్పంచ్ నరేష్,తదితరులు ఉన్నారు.

# మహిళల అణచివేతకు కుల-పితృస్వామ్య వ్యవస్థే కారణం: మీనాక్షి నటరాజన్

హైదరాబాద్, మే 21 : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసుపై కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్పందించారు. ఈ కేసుపై వస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సమానత్వానికి సమాజం ఇంకా చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో పోక్సో కేసు తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు. ఈ రోజు (గురువారం) గాంధీభవన్‌లో మీడియాతో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. ఈ కేసులో బాధితురాలిని నిందించడం కాదని.. నేరస్తుల పెంపకాన్ని ప్రశ్నించాలని అన్నారు. కుల సమూహంలో నష్టపోయేది మహిళలే..నిర్భయ ఘటన నుంచి ఇప్పటి వరకు బాధితురాలినే నిందించే ధోరణి మారలేదని మీనాక్షి నటరాజన్ విమర్శించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఫిర్యాదు నమోదవడంతో పలు ప్రశ్నలు ఎదురవుతున్నాయని తెలిపారు. కులాల ప్రకారం మహిళలను అణగదొక్కే పితృస్వామ్య వ్యవస్థ మరోసారి వెలుగులోకి వచ్చిందని ప్రస్తావించారు. కుల సమూహంలో



నష్టపోయేది మహిళలేనని పెరియార్ వ్యాఖ్యలను గుర్తు చేశారు. బాలికల దుస్తులు, పెంపకంపై విమర్శలు చేయడం దారుణమని ధ్వజమెత్తారు. పితృస్వామ్య సమాజంలో అబ్బాయిల హింసాత్మక ప్రవర్తనను సాధారణంగా చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదు.. కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. నీతి సూత్రాలు మాట్లాడేవారు ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. వ్యక్తులపై నిందలు కాదని.. పితృస్వామ్యంపై పోరాటమే అవసరమని వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. సామాజిక న్యాయం తర్వాత చెప్పుకొచ్చారు.

# బీఆర్ఎస్ పాదయాత్ర అనగానే పాలమూరుపై సీఎం రివ్యూలు

## : శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ : పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ బీఆర్ఎస్ పాదయాత్ర కచ్చితంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు ప్రాజెక్టుపై పాదయాత్ర అనగానే సీఎం హడావుడి స్టార్ట్ చేశారని, వెంటనే సీఎం రివ్యూ చేసి , ఇరిగేషన్ అధికారులు లేకుండా సమావేశం ఏర్పాటు చేయడం ఏం లాభమని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లలో రివ్యూల మీద రివ్యూలు చేస్తున్న పనులు ముందుకు సాగటం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పనులను ప్రజలకు చూపిస్తామని వెల్లడించారు .తెలంగాణ సమాచారంపాలమూరు,రంగారెడ్డిని పూర్తి చేసి ప్రజలకు నీళ్లు ఇవ్వాల్సిందేనని అన్నారు. నార్లాపూర్,ఏదుల రిజర్వాయర్లు 95 శాతం పూర్తి అయ్యాయి. కాలువలు దాదాపు 98 శాతం బీఆర్ఎస్ హయాంలో పూర్తి చేశాం. కాంగ్రెస్ వచ్చిన తర్వాత టెండర్లు క్యాన్సల్ చేశారని మండిపడ్డారు. ఏపీలో చీఫ్ సెక్రెటరీగా పని చేసిన ఆదిత్య నాథ్ దాసును సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఇరిగేషన్ సలహాదారుగా పెట్టుకున్నారని, ఆయన కారణంగా తెలంగాణకు నష్టం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ఏం చేసిందో పాదయాత్ర చేసి చూపించాలని డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లాను కాంగ్రెస్ నాశనం చేస్తుందని పేర్కొన్నారు. పాలమూరు జిల్లాలో ఒక్క ఎకరా ఎండిపోకుండా కేసీఆర్ ప్రాజెక్టులను డిజైన్ చేస్తే కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల జనవరిలోనే జూరాల ఎండిపోయిందని విమర్శించారు. జూరాల నుంచి నీళ్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, శ్రీశైలం నుంచి మే నెలలో నీళ్లు లిఫ్ట్ చేసుకోవచ్చని సూచించారు. పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టు టెండర్లను రీ కాల్ చేయాలని కోరారు. పాదయాత్ర జూన్ లో ఉంటుందని, త్వరలోనే తేదీ ప్రకటిస్తామని శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. నార్లాపూర్ నుంచి ఉద్దండాపూర్ వరకు తమ పాదయాత్ర ఉంటుందని వివరించారు. వచ్చే ఆరు నెలల్లో పాలమూరు,రంగారెడ్డిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్టు అనుమతులకు గోదావరి కావేరి లింక్ ప్రాజెక్టుతో లింక్ పెట్టడం తెలంగాణ పాలిట ద్రోహమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో టీడీపీ అనుకూల ప్రభుత్వం ఉందని ఏపీకి అనుకూల నిర్ణయాలు తీసుకుంటారా ? అని కేంద్రాన్ని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కు ఐదుగురు ఎంపీలుంటే తెలంగాణకు ఇంత అన్యాయం జరిగేదా ? అని అన్నారు. ఢిల్లీ లో తెలంగాణ అనుకూల గొంతులు లేకపోవడం వల్ల రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ సీఎం అయ్యాక సాగు నీటికి ప్రాధాన్యత ఇచ్చారని,పాలమూరు,రంగారెడ్డిలో ఐదు రిజర్వాయర్లు పూర్తి చేశామని వెల్లడించారు. రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# అందరూ దొంగలే.. తోలుతీస్తా.. మునిపల్లి తహసీల్దార్ ఆఫీసులో మంత్రి దామోదర అనుచరుడి హల్‌చల్

మునిపల్లి, మే 21: సంగారెడ్డి జిల్లా మునిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అనుచరుడు, రైకోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి దురుసుగా ప్రవర్తించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులను ఉద్దేశించి అందరూ దొంగలే.. మీ అందరి తోలు తీస్తా జాగ్రత్త అంటూ హెచ్చరించినట్లు తెలిసింది. మహిళా అధికారులు ఉన్నారనే విచక్షణ కూడా లేకుండా, ఇష్టమొచ్చిన భాషలో మాట్లాడారని రెవెన్యూ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునిపల్లికి చెందిన ఓ వ్యక్తి రెసిడెన్స్ సర్టిఫికెట్‌కు అవసరమైన పత్రాలను సమర్పించకపోవడంతో రెవెన్యూ అధికారులు తిరస్కరించారు. దీంతో ఆగ్రహానికి గురైన సుధాకర్ రెడ్డి తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి ఆగ్రహం వ్యక్తం చేశాడు. అధికారుల్లా పనిచేయండి.. దొంగల్లా చేయకండి అంటు దురుసుగా మాట్లాడాడు. పైసల్ ఇస్తేనే పనులు చేస్తామని మెడలో బోర్డులు వేసుకోండి అంటూ అవమానించాడు. మిమ్మల్ని బట్టలు విప్పి రోడ్డుపై నిలబెడతా.. మీ అంతుచూస్తా అంటూ మహిళల ముందే అవమానకరంగా మాట్లాడినట్లు సమాచారం. ఈ ఘటనపై కార్యాలయానికి వచ్చిన ప్రజలు కూడా తీవ్ర అసంతృప్తి



వ్యక్తం చేస్తున్నారు. అధికారులపై పెత్తనమేంటి? రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అనుచరుడిగా పేరొన్న మంతూరి సుధాకర్ రెడ్డి పలుమార్లు రెవెన్యూ అధికారులపై పెత్తనం చెలాయించినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కలెక్టర్ లెవల్లో నేను మీటింగ్ తీసుకుంటా. అందరూ హాజరుకావాలని దురుసుగా మాట్లాడారని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగం లేకపోయినా ఫర్వాలేదు.. ఇలాంటి వాళ్లతో మాటలు పడాల్సిన అవసరం లేదని అనుకుంటున్నారు. తమతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మంతూరి సుధాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బంది కోరుతున్నారు. ఈ వ్యవహారాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లాలని చర్చించుకుంటున్నారు.

# తెలంగాణలో బీజేపీ,కాంగ్రెస్ ఉమ్మడి పాలన : ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్



నిజామాబాద్ : తెలంగాణలో బీజేపి కాంగ్రెస్ పార్టీలు కలిసి ) పరిపాలన చేస్తున్నాయని ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సభ్యత నమోదు సన్నాహక సమావేశంలో ఆయన మాట్లా డారు. పార్టీ నాయకులు సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఓటరు సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం స్నేహపూర్వకంగా ఉంటూ బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేసి కుటిల రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మాజీ జడ్పీ చైర్మన్ దాదాన్నగారి విట్టల్ రావు, మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్,
తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కొత్తగా మరో రైల్వే లైన్.. మరో ఐదేళ్లలో మారిపోనున్న భద్రాద్రి జిల్లా ముఖచిత్రం..

హైదరాబాద్ :రామగుండంలో రైలు ఎక్కి మేడారంలో మొక్కులు చెల్లించుకొని, ఆ తర్వాత భద్రాచలంలో రైలు దిగి రాముణ్ని దర్శించుకుంటే..? భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) స్టేషన్లో రైలు ఎక్కి విశాఖపట్నంలో దిగి బీచ్‌లో ఎంజాయ్ చేసి.. మళ్లీ భద్రాచలం రోడ్ మీదుగానే రామ గుండం వెళ్లిపోతే..? ఊహ భలే ఉంది కదా. కొత్తగా ఏర్పాటు కానున్న రామగుండం-మణుగూరు రైల్వే లైన్‌తో పాటు.. ఇప్పటికే రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన భద్రాచలం రోడ్-కొవ్వూరు రైల్వే లైన్ ఏర్పాటయితే ఈ కల త్వరలోనే సాకారం కానుంది. తెలంగాణలో మరో కొత్త రైల్వే మార్గం




అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, పారి శ్రామిక కేంద్రాలను కలుపుతూ కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. మణుగూరు-రామగుండం కొత్త రైలు మార్గాన్ని ఐదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.5818.45 కోట్లు ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును పబ్లిక్-ప్రయివేట్ భాగస్వామ్యంలో పూర్తి చేయనున్నారు. 207.8 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మణుగూరు-రామగుండం మధ్య 90 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ప్రస్తుతం మణుగూరు నుంచి రామగుండం వెళ్లడానికి భద్రాచలం రోడ్, కాజీపేట మీదుగా చుట్టూ తిరుగుతూ ప్రయాణించాల్సి వస్తోంది. కొత్త రైల్వే అందుబాటులోకి వస్తే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. గిరిజనుల అతిపెద్ద జాతర జరిగే మేడారం ప్రాంతానికి రైలులో వెళ్లొచ్చు. మంథని, భూపాలపల్లి, మేడారం, తాడ్వాయి, గోపాలరావుపేట మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ రైలు మార్గం న్యూఢిల్లీ-చెన్నై మార్గంలోని విజయవాడ-నాగ్‌పూర్ సెక్షన్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది. ప్రజా రవాణాతోపాటు బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాలు, ఖనిజాల ఎగుమతులకు ఈ రైల్వే మార్గం కీలకం కానుంది. పెద్దపల్లి, ములుగు జిల్లా ప్రజలు మేడారం, భద్రాచలం లాంటి ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాలకు తక్కువ ఖర్చుతో, సౌకర్యవంతంగా వెళ్లడానికి వీలవుతుంది. ఏడాదిలోగా భూసేకరణ ప్రాజెక్టును పూర్తి లక్ష్యంగా పెట్టుకుంది.

# కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌ను కలిసిన మంత్రి తుమ్మల.. చర్చించిన అంశాలివే

హైదరాబాద్, మే 21: కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఈరోజు(గురువారం) రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్ ఐఐఎంఆర్‌లో కేంద్ర మంత్రిని కలిసిన తుమ్మల.. మొక్కజొన్న, జొన్న పంటలను పీఎస్ఎస్ స్కీంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి పీఎంఆర్‌కేవీవై-పీడీఎంసీ పథకాల కింద ఉద్యానశాఖకు నిధుల కేటాయింపులు పెంచాలని వినతి చేశారు. ఈ రబీ సీజన్‌కు సంబంధించిన పొద్దుతిరుగుడు కొనుగోలు పరిమితిని 3,690 మెట్రిక్ టన్నుల నుంచి 15,262 మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్రమంత్రిని మంత్రి తుమ్మల కోరారు. పామాయిల్‌పై ఉన్న దిగుమతి సుంకాన్ని



పెంచేలా సంబంధిత మంత్రిత్వ శాఖతో మాట్లాడాలని మంత్రి తుమ్మల కోరారు. మంత్రి చేసిన వినతులపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమగ్ర సమీక్ష నిర్వహించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

# ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంపై కీలక అప్డేట్.. 2 ప్యాకేజీలుగా మార్పు, టెండర్లకు ఆహ్వానం

హైదరాబాద్ :రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం పనులపై కీలక అప్డేట్ వచ్చింది. ఈ పనులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. 2 ప్యాకేజీలతో బిడ్ల దాఖలుకు టెండర్ల ఆహ్వానించారు. ప్యాకేజీ-1లో గిర్మాపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు.. ప్యాకేజీ-2లో ప్రజ్ఞాపూర్ నుంచి తంగడ్‌పల్లి వరకు ఉంటుంది. ఈ రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం 161 కిలోమీటర్లు, ఆరు వరుసలుగా ప్లాన్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రం సహకారంతో ప్రతిష్టా త్మకం గా చేపట్టిన హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో కీలక ముందడుగుపడింది. కేంద్రం ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.. 5



ప్యాకేజీలను 2 ప్యాకేజీలుగా కుదించి వేర్వేరుగా ఎన్‌హెచ్ఏఐ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ రీజినల్ రింగ్ రోడ్డు మొత్తం 161.518 కిలోమీటర్లు ఆరు వరుసలుగా రూ.9,362.4 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఈ రీజినల్ రింగ్ రోడ్డు టెండర్లకు సంబంధించి జులై 7వ తేదీ ఉదయం 11 గంటల వరకు గడువు ఉంది.. ఆలోపు ఆన్‌లైన్‌లో బిడ్‌లను సమర్పించాలని అధికారులు సూచించారు. ఆ మరుసటి రోజు (జులై 8)న బిడ్‌లు తెరుస్తారు. డిజైన్, బిల్ట్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ ప్రాతిపదికన ఈ ఆర్ఆర్ఆర్ పనులు చేపట్టాల్సి ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ నోటిఫికేషన్‌లో తెలిపింది.

ఈ ఆర్ఆర్ఆర్ సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్‌లో మొదలై.. యాదాద్రి భువనగిరి జిల్లా తంగడ్‌పల్లి దగ్గర ముగుస్తుంది. ప్యాకేజీ 1లో 83.518 కిలోమీటర్లు పొడవున సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు రూ.4,918.71 కోట్లు వ్యయంగా అంచనా వేస్తున్నారు. ప్యాకేజీ 2లో మొత్తం 78 కిలోమీటర్లు కాగా.. రూ.4,443.69 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే ప్యాకేజీ-1, ప్యాకేజీ-2లో భూమిని సేకరించారు. ఈ 9చోట్ల నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు కనెక్ట్ అవుతాయి. 9 టోల్‌ప్లాజాల్లు, 44 పెద్ద బ్రిడ్జిలు, 127 చిన్న బ్రిడ్జిలు, 44 అండర్ పాస్‌లు, 4 ఆర్వోబీలు రానున్నాయి. గత రెండేళ్లుగా ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులు వాయిదాపడుతున్నాయి. 2024 డిసెంబర్‌లో రీజినల్ రింగ్ రోడ్డును 4 వరుసలుగా ఐదు ప్యాకేజీలలో నిర్మించేందుకు టెండర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. వాస్తవానికి ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులకు సంబంధించి గతేడాది నవంబరు తెలిసిందే.

# దేశానికి సాంకేతికతను పరిచయం చేసిన నేత రాజీవ్ గాంధీ: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మే 21: మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశానికి సాంకేతికతను పరిచయం చేసి ప్రపంచంలో గుర్తింపు తెచ్చిన మహనీయుడు రాజీవ్ అని కొనియాడారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన



గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పుకొచ్చారు. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు.

# కిరీటం మాయంపై విచారణ.. అందుబాటులోని లేని ట్రస్ట్ సభ్యులు.. ఏసీ ఆగ్రహం



**కృష్ణాజిల్లా, మే 21:** గుడివాడలోని ప్రసిద్ధ శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కోటి రూపాయల విలువైన బంగారు కిరీటం మాయంపై దేవాదాయ శాఖ విచారణ చేపట్టింది. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ లలిత హుటాహుటిన ఆలయానికి చేరుకుని అర్చకుల నుంచి వివరాలు సేకరించారు. దేవస్థానం నిర్వహణ ట్రస్ట్ కార్యాలయానికి తాళాలు తెరిపించి రికార్డులు ఇవ్వాలని అడిగినట్లు సమాచారం. ట్రస్ట్ బోర్డులోని 31 మంది సభ్యులు ఎవరూ అందుబాటులో లేమంటూ ఫోన్లో సమాధానం చెప్పడంతో ఏసీ లలిత విస్మయం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఇచ్చినా అందుబాటులో లేకపోవడం ఏంటని ట్రస్ట్ సభ్యులపై లలిత ఆగ్రహం వ్యక్తం చేశారు.దాత కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఏసీ లలిత.. పూర్తి వివరాలు సేకరించారు. దేవాదాయ శాఖ కమిటీ పరిధిలో ట్రస్ట్ లేకపోవడంతో చర్యలు తీసుకోలేకపోతున్నామని స్పష్టం చేశారు. రికార్డులు పరిశీలించిన తర్వాతే ఏ విషయమైనా చెప్పగలమని వెల్లడించారు. బంగారు కిరీటం తాకట్టు వ్యవహారంలో ట్రస్ట్ కమిటీ సభ్యుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో విచారణ ముమ్మరం చేశారు. మధ్యాహ్నంలోపు విచారణ నివేదిక అందించాల్సి ఉండటంతో ఏసీ లలిత ఆలయంలోనే వేచి ఉన్నారు. ఈ వ్యవహారంలో తాకట్టు కొట్టు వ్యాపారి పరారీలో ఉన్నాడు. తన ఖాతాకు తాకట్టు డబ్బులు జమ చేస్తేనే ఊరికి వస్తానని ట్రస్ట్ బోర్డుకు తాకట్టు వ్యాపారి సమాచారం పంపినట్లు తెలుస్తోంది.ట్రస్ట్ సభ్యులకు యలవర్తి శ్రీనివాసరావు హెచ్చరిక విచారణ జరుగుతున్న సమయంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆలయానికి చేరుకున్నారు. దేవస్థాన ట్రస్ట్ బోర్డు చేసిన తప్పిదంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన వల్ల గుడివాడకు చెడ్డపేరు వస్తోందని కమిటీ సభ్యులకు ఫోన్ చేసి చెప్పానని తెలిపారు. కిరీటాన్ని స్వామివారికి అలంకరించాలని భక్తుల తరఫున డిమాండ్ చేశారు. కమిటీ సభ్యులు స్పందించకపోవడంతో కిరీటం అలంకరించే వరకు ఆలయంలోనే కూర్చుంటానని యలవర్తి స్పష్టం చేశారు. కిరీటం తాకట్టు పెట్టుకున్న బంగారు వ్యాపారిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవుడి విషయంలో జరిగిన అపచారం భక్తులను కలచివేసిందని, దీనిపై ఉన్నత స్థాయికి వెళ్తానని హెచ్చరించారు. సాయంత్రంలోపు కిరీటం అలంకరించకపోతే భక్తులతో కలిసి యాక్షన్ స్పష్టం చేశారు.

# 'జగన్‌కు అప్పుడే చెప్పినా వినలేదు.. జనసేనలో పదవులు అడగడానికి నాకు ఏం అర్హత ఉంది': బాలినేని



**అమరావతి :** తాను రాష్ట్ర రాజధానిని గుంటూరు నాగార్జున యూనివర్సిటీ దగ్గర నిర్మించాలని ఆనాడే జగన్‌కు చెప్పానన్నారు జనసేన పార్టీ నేత బాలినేని శ్రీనివాస్‌రెడ్డి. జగన్ మూర్ఖత్వపు నిర్ణయాలతో మరోసారి మావిగన్ అంటున్నారని.. ఆయన సీఎంగా ఉన్నప్పుడు మావిగన్ ఏమైందని ప్రశ్నించారు. తాను ఆనాడే కుటుంబాల జోలికి వెళ్లొద్దని చెప్పినా వినలేదన్నారు. వైఎస్ జగన్ కేంద్రాన్ని ప్రశ్నించే ధైర్యం లేదన్నారు బాలినేని.వైఎస్సార్‌సీపీని బలోపేతం చేయడం జగన్ వల్ల కావడం లేదన్నారు మాజీ మంత్రి, జనసేన పార్టీ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి . జగన్ అనాలోచిత నిర్ణయాలు, మొండి వైఖరితో పార్టీని, రాష్ట్రాన్ని దెబ్బతీశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ నాయకత్వ లోపం, ఒంటెద్దు పోకడల కారణంగానే నేతలు, ప్రజలు పార్టీకి దూరమయ్యారన్నారు. పార్టీని అభివృద్ధి చేయడం జగన్‌కి చేతకాదంటూ ఎద్దేవా చేశారు. జగన్ తీసుకున్న కొన్ని మూర్ఖపు నిర్ణయాల కారణంగానే 2024 ఎన్నికల్లో తాను ఓడిపోయానన్నారు. తాను ఓడిపోవడానికి వ్యక్తిగతమైన అంశాలు కారణం కాదన్నారు. గత ప్రభుత్వంలో జగన్ సీఎంగా బటన్లు నొక్కారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు.హయాంలో గుంటూరు నాగార్జున యూనివర్సిటీ దగ్గర రాజధానిని ఏర్పాటు చేస్తే బావుంటుందని జగన్‌కు చెప్పానని.. కానీ ఆయన పట్టించుకోలేదన్నారు బాలినేని శ్రీనివాసరెడ్డి. తాను రాజధాని విషయంలో సజ్జలకు కూడా సూచనలు చేశానని.. ఎవరూ పట్టించుకోలేదన్నారు. మరోసారి జగన్ మావిగన్ పేరుతో మరోసారి మూర్ఖత్వపు నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్ర రాజధాని మావిగన్ అని ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. తన కుమారుడు బాలినేని ప్రణీత్ ఎప్పటి నుంచో ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారని చెప్పుకొచ్చారు. తాను ఎన్నికల తర్వాత జనసేన పార్టీలో చేరానని.. కాబట్టి తనకు పదవులు అడగడానికి అర్హత లేదన్నారు బాలినేని శ్రీనివాస రెడ్డి. పెట్రోల్ ధరలు పెరగడానికి కూటమి కారణం అన్నట్లు వైఎస్సార్‌సీపీ ధర్నా చేసిందని.. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేది కేంద్ర ప్రభుత్వమన్న సంగతి జగన్‌కు తెలియదా అంటూ ప్రశ్నించారు బాలినేని. గతంలో సోనియా గాంధీని జగన్ ఎదురించి పార్టీ పెట్టారని అందరూ పొగిడారని.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడానికి జగన్‌కు ధైర్యం లేదన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కుటుంబాల గురించి విమర్శించిన సమయంలో 30మంది ఎమ్మెల్యేల సమక్షంలో ఖండించానన్నారు. అప్పుడే బావుండేదన్నారు.

# ఏపీలో రిలయన్స్ డేటాసెంటర్.. చంద్రబాబు సర్కార్ భారీ ప్రోత్సాహకాలు, ఏకంగా వేల కోట్లు



**విజయనగరం:** విజయనగరం జిల్లాలో ఏర్పాటు చేయనున్న రిలయన్స్ డేటా సెంటర్‌కు ఏపీ ప్రభుత్వం భారీగా రాయితీలు ప్రకటించింది. రిలయన్స్ రూ.1,08,000 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా.. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.19 వేల కోట్ల వరకూ రాయితీలను ప్రకటించింది. ఈ మేరకు డేటా సెంటర్‌కు భూమిని కేటాయించేందుకు అనుమతించారు. అలాగే భారీగా రాయితీలు కల్పించేందుకు ఓకే చెప్పారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడులతో వస్తున్న కంపెనీలకు భారీగా రాయితీలు, ప్రోత్సా హకాలు అందిస్తోంది. విజయనగరం జిల్లాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.1,08,010 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న కేబుల్ ల్యాం డింగ్ స్టేషన్, గిగా స్కేల్ ఏఐ డేటా సెంటర్‌కు ప్రభు త్వం దాదాపు రూ.19వేల కోట్ల వరకు భారీగా ప్రోత్సాహకాలను అందించింది. విజయనగరం జిల్లాలో రిలయన్స్ డేటా సెంటర్ కోసం 854.97 ఎకరాలను 25 శాతం తగ్గిం పు ధరతో కేటాయించేందుకు అనుమతి ంచా రు. రిలయన్స్‌కు ఆర్థిక, ఆర్థికేతర ప్రోత్సా హకాలు చెల్లించేందుకు టైలర్‌మేడ్ విధానంలో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.రిలయన్స్ సంస్థకు స్టాంపు డ్యూటీ మినహాయింపు ఇచ్చారు. యంత్రాలు, పరికరాలకు సంబంధించిన ఖర్చులో 6 శాతం పెట్టుబడి రాయితీ (రూ.4,500 కోట్లను 10 వాయిదాల్లో చెల్లిస్తారు). రిలయన్స్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి చేసే ఖర్చుపై స్టేట్ జీఎస్టీ మినహాయింపు ఇచ్చారు.. గరిష్ఠంగా 10 ఏళ్లలో రూ.2,527.38 కోట్లను చెల్లిస్తారు. లీజ్‌కు సంబంధించి 10 ఏళ్ల పాటూ స్టేట్ జీఎస్టీ గరిష్ఠంగా రూ.1800 కోట్లు మినహాయింపు ఇచ్చారు. నీటి టారిఫ్‌లో 15 శాతం రాయితీ (10 ఏళ్లలో రూ.552.41 కోట్లు).. ఏపీజీడబ్ల్యూ ఫైబర్ యాక్సెస్ కాస్ట్‌లో 20 ఏళ్ల పాటూ 30శాతం రాయితీ (రూ.1, 220. 71కోట్లు) ఇచ్చారు.రిలయన్స్‌కు విద్యుత్‌పై రాయితీ ప్రకటించారు.. 15 ఏళ్ల పాటూ యూనిట్‌కు రూపాయి చొప్పును రూ.3,1 14.18 కోట్లు రాయితీ ప్రకటించారు. రిలయన్స్ ఏర్పాటు చేసే క్యాపిటివ్ సోలార్ పార్క్‌కు 20 ఏళ్ల పాటూ మినహాయింపు ఇచ్చారు.

# వేసవి సెలవులతో పెరిగిన భక్తుల రద్దీ.. తిరుమలలో ఒక్కరోజే 86 వేల మంది భక్తుల దర్శనం



**తిరుమల :** తిరుమల అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగింది. వేసవి సెలవుల కారణంగా గత నాలుగు రోజుల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నారు. ముఖ్యంగా అలిపిరి మెట్ల వద్ద నుంచి కాలినడకన తిరుమలకు చేరుకుంటున్నారు.బుధవారం రికార్డు స్థాయిలో 86,315 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 44,107 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. తిరుమలలో 31 కంపార్టుమెంట్లు నిండిపోయి గోగర్భం డ్యాం వరకు భక్తులు క్యూలైన్‌లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల నుంచి 30 గంటల్లో సర్వదర్శనం అవుతుందని వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.94 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు వెల్లడించారు.

# ఏపీకి రూ.96 వేల కోట్లతో మరో భారీ పరిశ్రమ.. 6,042 ఎకరాల్లో, భారీగా ప్రోత్సాహకాలు



లఏపీలో ఏర్పాటు కానున్న బీపీసీఎల్ ప్రాజెక్టుకు ప్రభుత్వం భారీ ప్రోత్సాహకాలు అందించింది. స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మినహాయించారు. ఈ మేరకు బీపీసీఎల్ ప్రాజెక్టుకు 6,042 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ భూముల బదిలీ ప్రక్రియకు అనుమతించింది. ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకాలతో బీపీసీఎల్‌కు మొత్తం రూ.147.33 కోట్లకు పైగా ప్రయోజనం చేకూరనుంది. ఈ ప్రాజెక్టు నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమలు, కంపెనీలు క్యూకట్టాయి. మిట్టల్ స్టీల్, గూగుల్ డేటా సెంటర్, యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్ట్ సహా ఎన్నో పెట్టుబడులు వచ్చాయి. వీటితో పాటుగా ఏపీకి బీపీసీఎల్ (భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) పెట్రో కెమికల్ కాంప్లెక్స్, గ్రీన్‌ఫీల్డ్ ఆయిల్ రిఫైనరీ కూడా ఏర్పాటు కాబోతోంది. నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టు సమీపంలో ఈ కాంప్లెక్స్, రిఫైనరీ ఏర్పాటు చేయనుండగా.. తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం6,042.46 ఎకరాలు బీపీసీఎల్‌కు బదిలీ చేసేందుకు ఓకే చెప్పింది.. ఈ మేరకు ప్రభుత్వం సవరించిన ఉత్తర్వులను జారీ చేసింది. ఈ భూమి బదిలీకి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల్ని మినహాయిస్తూ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల డైరెక్టర్లను ఆదేశించింది ప్రభుత్వం.నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్ట్ సమీపంలోనే బీపీసీఎల్ ఏకం గా రూ.96,862 కోట్ల పెట్టుబడితో పెట్రో కెమికల్ కాంప్లెక్స్, గ్రీన్‌ఫీల్డ్ ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తోంది. బీపీసీఎల్ భారీగా పెట్టుబడులు పెడుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం భారీగా ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ కోసం ముందు 6వేల ఎకరాలను కేటాయి ంచగా.. తాజాగా 6,042 ఎకరాలను వ్యయ ప్రాతిపదికన బీపీసీఎల్‌కు బదిలీ చేసేందుకు సవరించిన ఉత్తర్వులు జారీ చేసింది. బీపీసీఎల్‌కు భూముల బదిలీ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత శాఖల్ని ఆదేశించారు. మొత్తం 6,042 ఎకరాలకు సంబంధించి స్టాంప్ డ్యూటీ కింద రూ.127.68 కోట్లు, రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ.19.64 కోట్ల మినహాయింపు ఇచ్చారు. మొత్తం రూ.147.33 కోట్లకు పైగా బీపీసీఎల్‌కు ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. బీపీసీఎల్‌కు ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలో ఉన్న ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీలో మాడు పగిలేలా ఎండలు.. ఈ సీజన్లోనే అత్యధికంగా 47.6 డిగ్రీలు నమోదు, ఎక్కడంటే



**అమరావతి :** భానుడి భగభగలతో రాష్ట్రం కూడా నిప్పుల కొలిమిలా మారింది. ఈ నెల 24వ తేదీ వరకు అనేక రాష్ట్రాల్లో (ఏపీలో కోస్తాలోని అనేక ప్రాంతాలు, రాయలసీమలో పలు ప్రాంతాలు) వడగాడ్పులు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటి నమోదవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బుధవారం రాష్ట్రంలో ఎండ తారెత్తించింది. ఈ వేసవి సీజన్‌లోనే అత్యధికంగా పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. ఆంధ్ర ప్రదేశ్‌లో భానుడి భగభగలు కొనసాగు త న్నాయి.. ఎండ తీవ్రత పెరుగుతోందని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. వచ్చే నాలుగు రోజులు ఎండలు, వేడిగాలుల తీవ్రత కొనసాగే అవకాశం ఉంది అంటున్నారు. ఇవాళ పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఉమ్మడి గోదావరి జిల్లాలు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో 45 డిగ్రీల నుంచి 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుందని అంచనా వేస్తు న్నారు. విజయనగరం, మార్కాపురం జిల్లాల్లో 44 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుందంటున్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో 40 నుంచి 43 డిగ్రీల వరకు నమో దవుతాయం టున్నారు .ఇవాళ 74 మండలాల్లో తీవ్రవేడిగాలులు, 232 మండలాల్లో వేడిగాలులు.. శుక్రవారం24 మండలాల్లో తీవ్రవేడిగాలులు, 270 మండలాల్లో వేడిగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో ఈ సీజన్ లోనే అత్యధికంగా 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కృష్ణా జిల్లా కంకిపాడు, మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 46.1 డిగ్రీలు.. తణకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏపీలో బుధవారం 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# వీడియోను ట్వీట్ చేసిన రోజా.. చీణాకు కొత్త మీనింగ్, నగరి నియోజకవర్గానికి లింక్ చేస్తూ



**చిత్తూరు జిల్లా :** జీడీ నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే థామస్ వీడియోను మాజీ మంత్రి రోజా ట్వీట్ చేశారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవుతోందని.. మట్టి, ఇసుక రవాణాపై అధికార పార్టీ ఎమ్మెల్యే చేసిన బహిరంగ మాటలు వైరల్ అవుతున్నాయన్నారు. తన నియోజకవర్గం నగిరికి కనెక్ట్ చేస్తూ టార్గెట్ చేశారు. చీణాకు కొత్త మీనింగ్ చెప్పుకొచ్చారు రోజా .మాజీ మంత్రి రోజా టీడీపీ ఎమ్మెల్యే వీడియోను ట్వీట్ చేశారు. కూటమి పాలనలో అధికార పార్టీ ఎమ్మెల్యేనే అక్రమాలు జరుగుతున్నాయని చెబుతున్నారంటూ.. రెండు రోజుల క్రితం ఆయన చేసిన వ్యాఖ్యల్ని ప్రస్తావించారు. చిత్తూరులో జరిగిన మీడియా సమావేశంలో టీడీపీ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయని రోజా స్పందించారు. 'మా నియోజకవర్గాల్లో ట్రాక్టర్లు కనిపిస్తే కథనాలు.. మరి చంద్రగిరి, నగరిలో జరుగుతున్న వాటిపై ఎందుకు రాయడం లేదు?' అంటూ ఎమ్మెల్యే బహిరంగంగానే ప్రశ్నించారని చెప్పుకొచ్చారు. 'ఇప్పుడు ప్రజల్లో చర్చ ఏంటంటే.. ఇసుక, మట్టి అక్రమ రవాణాపై సాక్షాత్తు అధికార పార్టీ ఎమ్మెల్యేల బహిరంగ మాటలే వైరల్ అవుతున్నాయి' అంటూ రోజా ట్వీట్ చేశారు.రెండు రోజుల క్రితం చిత్తూరుజిల్లా గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దళితుల్ని ఎదగనివ్వండి.. ఇన్నాళ్లూ మమ్మల్ని అణగదొక్కారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. జీడీ నెల్లూరు నియోజకవర్గంలోనే మట్టి అక్రమ రవాణా జరుగుతోందా.. చంద్రగిరి, నగరిలో కూడా తరలిపోతోంది కదా అంటూ ప్రశ్నించారు. తాను అక్రమంగా డబ్బులు సంపాదించాల్సిన అవసరం లేదని.. డాక్టర్ అయిన తాను వైద్యవృత్తిలో బాగానే సంపాదిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అలాంటిది తాను మట్టిని అక్రమ రవాణా చేసి సంపాదించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో కొన్ని ప్రైవేట్ సర్వే సంస్థలు ఎమ్మెల్యేలకు ర్యాంకులు ఇస్తున్నాయని.. ఆ సంస్థలకు రూ.5లక్షలు థామస్ చెప్పుకొచ్చారు.

# సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు..సంతానమే సంపద అంటున్నారు : వైఎస్ జగన్ ఘాటు విమర్శ



**అమరావతి :** ఏపీ సీఎం చంద్రబాబు ఏనాడు కూడా చెప్పింది చేయడని మాజీ సీఎం , వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విమర్శించారు. గత ఎన్నికల్లో సంపద సృష్టించి పేదలందరికీ పంచి పెడుతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బాబు మాట మార్చారని ఎద్దేవా చేశారు.ఆయన నేడు సంతానమే సంపద అని అంటూన్నారని విమర్శించారు. ప్రజలు ముగ్గురిని, నలుగురిని కనమని చెప్తున్నాడని అన్నారు. ముగ్గురిని కంటే ముప్పైవేలు, నలుగురిని కంటే నలభై వేలు ఇస్తామని మోటివేట్ చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు, ఆయన కొడుకు మాత్రం ఒకరినే కన్నారని ఎద్దేవా చేశారు. ఎక్కువ మంది పిల్లలు ఉంటే క్వాలిటీ ఎడ్యుకేషన్ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.ప్రజలు పేదరికంలోనే ఉండాలా. వారికి ఇంగ్లిష్ చదు వులు వద్దు, వారి బ్రతుకులు ఎప్పుడు చిరిగిపోయే ఉండాలని చంద్రబాబు ఆలోచన అని ఆరోపించారు. సూపర్ సిక్స్, సెవన్ పేరిట ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారని జగన్ వివరించారు.

# ముగిసిన వైసీపీ నేత నిత్యానంద రెడ్డి పోలీస్ కస్టడీ



**కడప, మే 21:** వైసీపీ నేత, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి రెండు రోజుల పోలీస్ కస్టడీ ముగిసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద దస్తగిరి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న నిత్యానంద రెడ్డిని రెండు రోజుల పాటు చిన్నచౌక్ పోలీసులు విచారించారు. కడప సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ నేతను కోర్టు అనుమతితో పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. పెద్ద దస్తగిరి హత్య కేసులో నిందితుల వాంగ్మూలం మేరకు వైసీపీ నేతను విచారించారు. హత్య తర్వాత నిందితులు పారిపోయేందుకు మాజీ డిప్యూటీ మేయర్ సహకరించారనే కోణం లోనూ విచారణ జరిగినట్లు తెలు స్తోంది.పెద్ద దస్తగిరి, నిత్యానంద రెడ్డి మధ్య భూ లావాదేవీలపై విచారి ంచినట్లు సమాచారం. దస్తగిరి హత్య వెనుక మరికొందరి పాత్ర ఉన్నట్లు పోలీసుల విచారణలో బయట పడినట్లు తెలుస్తోంది. విచారణ అనం తరం మొబైల్ కోర్టు జడ్జి ముందు నిత్యానంద రెడ్డిని ప్రవేశపెట్టిన పోలీసులు.. అనంతరం కడప సెంట్రల్ జైలుకు తరలించారు.

# శ్రీకాళహస్తి ఆలయంలో భక్తులు క్యూ లైన్లలో నిలబడాల్సిన పనిలేదు.. కీలక నిర్ణయం



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ అన్ని ఆలయాల్లో ఆన్‌లైన్ సేవల్ని అందుబాటులోకి తీసుకొ స్తోంది. ఈ మేరకు ప్రధాన ఆలయాల్లో ఆన్‌లైన్ టికెట్ల విక్రయాలకు శ్రీకారం చుట్టింది. తాజాగా శ్రీకాళహస్తీ శ్వరాలయంలోనూ ఆన్‌లైన్ సేవ ల్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. టికెట్లన్నీ ఆన్‌లైన్‌లోనే జారీ చేస్తున్నారు. రాహు, కేతు పూజల రూ.5 వేలు, రూ.2500, రూ.1500 టికెట్లు ఆన్‌లైన్‌లో జారీ చేశారు.. ఆన్‌లైన్ సేవలతో దళారులకు చెక్ పెట్టొచ్చంటున్నారు. శ్రీకాళహస్తి ఆలయానికి వెళ్లే భక్తులకు ముఖ్యగమనిక.. దోష పూజల టికెట్లకు సంబంధించి కీలక మార్పులు చేశారు.. దోష పూజల్లో ఆన్‌లైన్ సేవలు ప్రారంభించారు. తాజాగా రాహు, కేతు పూజలకు సంబంధించిన రూ.5వేలు, రూ.2500, రూ.1500 టికెట్లను ఆన్‌లైన్‌లో జారీ చేశారు. భక్తులు ఈ టికెట్లను నగదు రహితంగా కొనుగోలు చేస్తున్నారు. కొంతమంది దళారులు పూజ, దర్శనం టికెట్ల పేరుతో భక్తుల దగ్గర డబ్బులు వసూలు చేసేవారు.. కొత్తగా ఆన్‌లైన్ విధానం అమల్లోకి రావడంతో భక్తులే స్వయంగా టికెట్లు కొనుగోలు చేస్తున్నారు.శ్రీకాళహస్తి దేవస్థానం భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులు టిక్కెట్ల కోసం క్యూల్లో ఎక్కువసేపు నిలబడే ఇబ్బందులు టులోకి తీసుకొచ్చారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఎబోలా వైరస్ వ్యాప్తి: ఎయిర్‌పోర్టుల్లో హైఅలర్ట్.. కేంద్రం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ :** ప్రపంచంపై కరోనా మాదిరి మరో వైరస్ విరుచుకుపడబోతుందా? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే డబ్ల్యూహెచ్ఓ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. కాంగో, ఉగండా, దక్షణ సూడాన్‌లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. దీంతో ఆ దేశాల నుంచి వచ్చేవాళ్లు, ఆయా దేశాల మీదుగా ప్రయాణించేవాళ్లకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ తాజాగా మార్గదర్శకాలను జారీచేసింది. ఆఫ్రికా దేశాలైన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్‌లో ఎబోలా వైరస్ వ్యాప్తి ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ అంతర్జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. దీంతో భారత్‌కు కూడా అప్రమత్తమైంది. ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం సహా దేశంలోని మిగతా విమానాశ్రయాలు, పోర్టుల్లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది. కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ లాంటి దేశాల నుంచి వచ్చేవారికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని సూచించింది. మన దేశంలో ఇప్పటివరకు ఎబోలా కేసు ఎక్కడా నమోదు కాలేదు. కానీ, ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగానే ఈ స్క్రీనింగ్ పరీక్షలకు ఆదేశించింది. కేంద్ర ఆరోగ్య శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. ఎబోలా వైరస్ వ్యాప్తిలో ఉన్న కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే వారిని, ఆయా దేశాల మీదుగా ప్రయాణించేవారికి ప్రత్యేకంగా టెస్టులు చేస్తున్నారు. వీరిలో ఎవరికైనా లక్షణాలు ఉంటే ఎయిర్‌పోర్ట్ హెల్త్ ఆఫీసర్ లేదా హెల్త్ డెస్క్ వద్ద రిపోర్ట్ చేయాలని సూచించింది. ఒకవేళ నెగెటివ్ వచ్చినవారికి 21 రోజులలోపు లక్షణాలు కనిపిస్తే.. వెంటనే డాక్టర్లను సంప్రదించి తమ ట్రావెల్ హిస్టరీ గురించి తెలపాలని కోరింది.

ఎబోలా వైరస్ బాధితుల్లో తీవ్రమైన జ్వరం, తలనొప్పి, గొంతు నొప్పి, కండరాల నొప్పులు, నీరసం, వాంతులు, విరేచనాలు ,కడుపు నొప్పి వంటి లక్షణాలు ఉంటాయి. తీవ్రత పెరిగితే ముక్కు, నోటి నుంచి రక్తస్రావం వంటివి వస్తాయి. అత్యంత ప్రాణాంతకమైన ఈ వైరస్.. కరోనా మాదిరి గాలి ద్వారా వ్యాపించదు.




బాధితులతో సన్నిహితంగా ఉండేవారికి వ్యాపిస్తుంది. వైరస్ బాధిత రక్తం, లాలాజలం, చెమట లేదా ఇతర ద్రవాలను నేరుగా తాకితే ఒకరి నుంచి ఒకరికి సంక్రమిస్తుంది. కాబట్టి సాధారణ ప్రయాణికులకు లేదా ప్రజలకు దీని ముప్పు తక్కువని ఎయిమ్స్ వైద్య నిపుణులు స్పష్టం చేశారు. ఎబోలా అనేది ఆర్థోఎబోలావైరస్ జాతికి చెందిన జూనోటిక్ ఇన్ఫెక్షన్. ఇది మానవులలో అత్యంత ప్రాణాంతకమైంది. ఎబోలా సన్నద్ధత, ప్రతిస్పందన చర్యలపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అధికారులతో కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పీఎస్ శ్రీవాస్తవ సమీక్ష నిర్వహించారు. దేశంలో ఇప్పటివరకు ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని, అన్ని స్థాయిలలో సన్నద్ధతను నిర్ధారించుకోవాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కోరారు. అయితే, ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔఒూ) అంతర్జాతీయ ఎమర్జెన్సీని ప్రకటించిన నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది.

# క్యాబినెట్ ప్రమాణస్వీకారంలో తమిళ గీతానికి మళ్లీ అవమానం.. ఆగని విజయ్ వివాదాల పరంపర


**తమిళనాడు:** తమిళనాడులో కొత్త ప్రభుత్వం వరుస వివాదాల్లో ఇరుక్కుంటోంది. సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారం రోజునే వివాదంతో మొద లైంది. వేదికపై మూడో స్థానంలో తమిళ రాష్ట్ర గీతాన్ని ఆలపించడం తీవ్ర దుమారం రేపింది. ఇందులో తమ పాత్ర లేదని, గవర్నర్ కార్యా లయం వల్లే ఇలా జరిగిందని సర్దిచెప్పుకుంది. అంతేకాదు, మళ్లీ ఇలా జరగదని హామీ ఇచ్చింది. కానీ, ఆ హామీ ఒట్టిదేనని తేలిపో యింది. క్యాబినెట్ ప్రమాణ స్వీకారంలోనూ మూడోసారి తమిళ తాయ్‌ను ఆలపించారు. తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ క్యాబినెట్ విస్తరణ వేళ.. మళ్లీ రాష్ట్ర గీతానికి అవమానం జరిగింది. సీఎంగా విజయ్ ప్రమాణస్వీకారం చేసిన రోజున ముందుగా వందేమాతరం, జనగణమన చివరిగా తమిళ రాష్ట్రగీతాన్ని ఆలపించడం తీవ్ర దుమారం రేగింది. ఇప్పుడు కూడా రాష్ట్ర గీతాన్ని చివరిగా ఆలపించారు. రెండు వారాల్లో ఇలా జరగడం ఇది రెండోసారి. సాంప్రదాయానికి విరుద్ధంగా 'తమిళ్ తాయ్ వాళుత్తు' ( తమిళనాడు రాష్ట్ర గీతం )ను చివరగా ఆలపించడం పెద్ద వివాదం




చెలరేగింది. విపక్ష డీఎంకే, అన్నాడీఎంకేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా.. మిత్రపక్షాలు అభ్యతరం తెలిపాయి. ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిలోనూ తమిళ గీతాన్నే మొదట ఆలపిస్తామని తమిళగ వెట్రి కజగం ( టీవీకే ), హామీ ఇచ్చింది. తమిళ గీతాన్ని చివరిగా పాడేందుకు దారితీసిన కేంద్ర ప్రభుత్వ సర్క్యులర్‌ను టీవీకే ఉటంకించింది. "మేము ఈ విషయంపై గవర్నర్‌ను ప్రశ్నించగా.. బాధ్యతాయుతమైన అధి కారిగా కేంద్రం జారీ చేసిన కొత్త సర్క్యులర్ ప్రకారం వ్యవహరించాలని ఆయన చెప్పారు. కాబట్టి తప్పనిసరి పరిస్థితుల్లో తమిళ గీతాన్ని మూడో పాటగా ప్లే చేశారు. అయితే, భవి ష్యత్తులో మళ్లీ ఇలా జరగదు"అప్పుడు మంత్రి ఆదవ్ అర్జున అన్నారు.మళ్లీ పది రోజుల వ్యవధిలోనే గమనార్హం.

# 'గుర్తించండి, తొలగించండి, బహిష్కరించండి': చొరబాటుదారులపై సువేందు అధికారి త్రీ స్టెప్ ప్లాన్

**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్ సరిహద్దుల భద్రతను పటిష్ఠం చేయడంతో పాటు అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపేలా సీఎం సువేందు అధికారి ఒక సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కంచె నిర్మాణ పనుల కోసం భూమిని బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్)కు బదలాయించే ప్రక్రియను వేగవంతం చేస్తూనే.. చొరబాటుదారులను ఏరిపారేయడానికి 'డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్' అనే పదునైన త్రిముఖ వ్యూహాన్ని ప్రకటించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. పశ్చిమ బెంగాల్ సరిహద్దు భద్రతను పటిష్ఠం చేసే దిశగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి కీలక నిర్ణయాలు తీసుకు న్నారు. ముఖ్యంగా అక్రమ చొరబాటుదారులను ఏరివేసే లక్ష్యంతో ఆయన 'డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్' (గుర్తించడం, తొలగించడం, బహిష్క రించడం) అనే త్రిముఖ వ్యూహాన్ని అమలు చేయబోతున్నట్లు



వెల్లడించారు. అలాగే సరిహద్దు కంచె నిర్మాణం కోసం అవసరమైన భూమిని బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్)కు త్వరితగతిన అప్పగించే ప్రక్రియను కూడా ప్రభుత్వం వేగవంతం చేసింది. సచివాలయం నబన్నాలో బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సువేందు అధికారి మాట్లాడుతూ.. దేశ భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తొలి దశలో భాగంగా.. అత్యంత కీలకమైన 27 కిలో మీటర్ల సరిహద్దు ప్రాం తంలో కంచె నిర్మాణం కోసం అవసరమైన భూ మిని రాబోయే తెలిపారు.

# తమిళనాడు కేబినెట్ విస్తరణ.. 23 మంది కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం.. విజయ్ టీంలో ఉన్నది వీరే..

**తమిళనాడు:** తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇటీవల అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే) ప్రభుత్వం తన మంత్రివర్గాన్ని భారీగా విస్తరించింది. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలను మంత్రివర్గంలోకి చేర్చుకుంటూ ప్రభుత్వం చారిత్రాత్మక అడుగులు వేసింది. కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన వారిలో టీవీకే పార్టీకి చెందిన 21 మంది ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్‌కు చెద్దిన ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా ఉండగా.. పూర్తి మంత్రుల సంఖ్య 32కు చేరుకుంది.ఋఎఅశ్రీ ఛీఒఎబ ఋఎఆఅవ్ జుఇ-జూఋఅంఆశీఅ 2026 : తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇటీవల అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం తన




మంత్రివర్గాన్ని భారీగా విస్తరించింది. కేబినెట్‌లోకి కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ ముఖ్యమంత్రి చేసిన సిఫార్సులకు తమిళనాడు గవర్నర్ అధికారికంగా ఆమోద ముద్ర వేశారు. చెన్నైలోని లోక్ భవన్ (రాజ్ భవన్) నుంచి విడుదలైన తాజా ప్రెస్ రిలీజ్ ప్రకారం.. టీవీకే సర్కారులో 2 కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, 21 మంది టీవీకే ఎమ్మెల్యేలు ఉన్నారు. మే 10వ తేదీన ముఖ్యమంత్రి విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులు మాత్రమే బాధ్యతలు స్వీకరించగా.. తాజా విస్తరణతో విజయ్ సర్కార్‌లోని మొత్తం మంత్రుల సంఖ్య 32కు చేరుకుంది.వివిధ ప్రాంతాలకు సమ ప్రాధాన్యత..సీఎం విజయ్ తన నూతన మంత్రివర్గ కూర్పులో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు, సామాజిక వర్గాలకు సమతూకం పాటించినట్లు స్పష్టం అవుతోంది. ఉత్తర తమిళనాడు నుంచి దక్షిణ జిల్లాల వరకు, అలాగే పశ్చిమ కొంగునాడు ప్రాంతం నుంచి డెల్టా జిల్లాల వరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ప్రతినిధులకు కేబినెట్‌లో చోటు కల్పించారు. మంత్రివర్గంలో చేరబోతున్న నూతన మంత్రులు, వారి నియోజక వర్గాలు పూర్తి వివరాలివే..!శ్రీనాథ్ – తూత్తుకుడి అసెంబ్లీ నియోజకవర్గం (214)
కమలి. ఎస్ -- అవినాశి అసెంబ్లీ నియోజకవర్గం (112)సి. విజయలక్ష్మి -- కుమారపాళయం అసెంబ్లీ నియోజకవర్గం (97)ఆర్.వి. రంజిత్‌కుమార్ -- కాంచీపురం అసెంబ్లీ నియోజకవర్గం (37) వినోద్ -- కుంభకోణం అసెంబ్లీ నియోజకవర్గం (171) రాజీవ్ -- తిరువాడనై అసెంబ్లీ నియోజకవర్గం (210) బి. రాజ్‌కుమార్ -- కడలూరు అసెంబ్లీ నియోజకవర్గం (155) వి. గాంధీరాజ్ -- అరక్కోణం అసెంబ్లీ నియోజకవర్గం (38) మథన్ రాజా. పి -- ఒట్టపిడారం అసెంబ్లీ నియోజకవర్గం (217) జగదీశ్వరి. కె -- రాజపాళయం అసెంబ్లీ నియోజకవర్గం (202) రాజేష్ కుమార్. ఎస్ -- కిలియూర్ అసెంబ్లీ నియోజకవర్గం (234) ఎం. విజయ్ బాలాజీ -- ఈరోడ్ ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం (98) గేష్ తమిళ్‌సెల్వన్. డి -- రాసిపురం అసెంబ్లీ నియోజకవర్గం (92)
విజయ్ తమిళన్ పార్థిబన్.

# ఇన్‌స్టాగ్రామ్‌లో బీజేపీని దాటేసిన 'కాక్రోచ్ జనతా పార్టీ'.. 12 మిలియన్ల ఫాలోవర్లతో సరికొత్త రికార్డు!

**న్యూఢిల్లీ :** భారతీయ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఇన్‌స్టాగ్రామ్‌లో అధికార బీజేపీ ఫాలోవర్ల సంఖ్యను సైతం దాటేసి సంచలనం సృష్టిస్తోంది. దేశ అత్యున్నత న్యాయమూర్తి చేసినట్లుగా ప్రచారంలోకి వచ్చిన ఒక వ్యాఖ్యకు నిరసనగా.. ప్రారంభమైన ఈ పార్టీ మూడు రోజుల వ్యవధిలోనే 12.7 మిలియన్ల మంది మద్దతులో ట్రెండింగ్‌లోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి 13 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉండగా.. రెండో స్థానంలో నిల్చిన ఈ సీజేపీ.. ఒకటి రెండు రోజుల్లోనే మొదటి స్థానానికి చేరుకుంటుందని అంతా అంచనా వేస్తున్నారు.

భారతీయ డిజిటల్ ప్రపంచంలో ఒక ఊహించని సంచలనం నమోదైంది. కేవలం వ్యంగ్యం, హాస్యం ప్రాతిపదికన ప్రారంభమైన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీ.. దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల సోషల్ మీడియా సామ్రాజ్యాన్నే వణికించేస్తోంది. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే ఈ పేజీ ఏకంగా 12.7 మిలియన్ల పైగా ఫాలోవర్లను సంపాదించుకుని ఇంటర్నెట్ సెన్సేషన్‌గా మారింది. ముఖ్యంగా




దేశంలోనే అత్యంత శక్తివంతమైన అధికార భారతీయ జనతా పార్టీ ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్యను కూడా ఇది అధిగమించడం విశేషం కాగా.. అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో బీజేపీకి 8.7 మిలియన్ల ఫాలోవర్లు, ఆమ్ ఆద్మీ పార్టీకి 1.9 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా.. అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ 13.2 మిలియన్ల ఫాలోవర్లతో ముందంజలో ఉంది. అయితే ఇప్పుడు కాంగ్రెస్ తర్వాత స్థానాన్ని కాక్రోచ్ జనతా పార్టీ సొంతం చేసుకుంది. కేవలం మూడు రోజుల వ్యవధి లోనే 12.7 మిలియన్ల ఫాలోవర్లను సంపాది ంచుకున్న ఆ పార్టీ.. ఒకటి రెండు రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీని కూడా దాటేసే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారు. అసలీ పార్టీకి క్రేజ్ ఎలా వచ్చిందంటే? ఈ 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆవిర్భావం వెనుక ఓ ఆసక్తికరమైన కథ ఉంది. మే 15వ తేదీన జరిగిన ఒక కోర్టు విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయ మూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ యువతను ఉద్దేశించి కొన్ని కామెంట్లు చేశారు. ముఖ్యంగా కొంతమంది నిరుద్యోగ యువకులు జర్నలిస్టులుగా, ఆర్టీఐ కార్యకర్తలుగా మారి అందరిపై దాడులు చేస్తున్నారంటూ ఆయన వ్యాఖ్యానించారు. అయితే తన వ్యాఖ్యలను తప్పుగా మార్చారని సీజేఐ చెబుతుడగా.. నిరుద్యోగ యువత మాత్రం దీన్ని చాలా సీరియస్‌గా తీసుకుంది. ముఖ్యంగా ఢిల్లీకి చెందిన దీప్కే అనే యువకుడు తీవ్ర అసంతృప్తికి గురయ్యాడు. వ్యవస్థపై ఉన్న అసహనాన్ని వ్యంగ్యంగా చూపేందుకు ఈ 'కాక్రోచ్ జనతా పార్టీ'ని స్థాపించారు. "వ్యవస్థ లెక్కించడం మర్చిపో యిన ప్రజల ప్రతినిధులం" అని, "బద్ధకస్తులు, నిరుద్యోగుల గొంతుక" అని ఈ వేదిక తమను తాము అభివర్ణించుకుంది. ఈ పేజీ ఇన్‌స్టా గ్రామ్ బయోలో "యువత యొక్క, యువత చేత, యువత కొరకు నడిచే రాజకీయ ఫ్రంట్" అని పేర్కొన్నప్పటికీ.. ఇది కేవలం పొలిటికల్ సెటైర్ మాత్రమేనని వారి వెబ్‌సైట్ స్పష్టం చేస్తోంది. ఐదు సూత్రాల మేనిఫెస్టోతో..!ప్రస్తుతం ఈ ఖాతాలో కేవలం 56 పోస్ట్‌లు మాత్రమే కాగా.. ఇవన్నీ విపరీతంగా వైరల్ అయ్యాయి. ముఖ్యంగా రాజకీయ సంస్కృతిని, వ్యవస్థాగత లోపాలను ఎండగడుతూ వారు చేసిన రీల్స్, మీమ్స్.. యువతను విపరీతంగా ఆకట్టుకున్నాయి. దీని క్రేజ్ ఎంతలా పెరిగిపోయిందంటే.. అఖిలేష్ యాదవ్, మహువా మొయిత్రా వంటి ప్రముఖ రాజకీయ నాయకులు కూడా దీన్ని ఫాలో అవుతున్నారు. దీనిపై స్పందించి మీతో కలిసి పని చేస్తామని కూడా చెప్పారు. 48 గంటల్లోనే 48 వేల మంది ఈ పార్టీలో చేరగా.. ఒక్క రోజులోనే ఈ పార్టీ ఇన్‌స్టాగ్రామ్ పేజీకి 12.7 మిలియన్ల ఫాలోవర్లు రావడం విశేషమనే చెప్పొచ్చు. అయితే ఈ పార్టీ కేవలంనవ్వులాటకే పరిమితం కాకుండా.. నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఒక ఐదు సూత్రాల మేనిఫెస్టోను కూడా విడుదల చేసింది. పరీక్షల పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్కూల్ బోర్డులలో రీ చెకింగ్ ఫీజులను డిమాండ్ చేసింది.

# పాకిస్థాన్‌లో ఉగ్రవాద నేతల వేట.. పీఓకేలో పుల్వామా మాస్టర్‌మైండ్ హతం

**న్యూఢిల్లీ :** పాక్‌లో వరుస ఉగ్రనేతల హత్యలు కొనసాగు తున్నాయి. తాజాగా, మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, 2019 పుల్వామా దాడి సూత్రధారి హతమ య్యాడు. అతడ్ని గుర్తుతెలియని వ్యక్తులు పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో హతమార్చారు. పుల్వామాకు చెందిన హమ్జా.. నిషేధిత ఉగ్రవాద సంస్థలో 2017లో చేరాడు. అప్పటి నుంచి క్రమంగా ఎదిగి.. కీలక కమాండర్ స్థాయికి ఎదిగాడు. చివరకు 2022లో అతడ్ని కేంద్రం మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా ప్రకటించింది. అప్పటి నుంచి అతడు పరారీలోనే ఉన్నాడు. పాకిస్థాన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఉగ్రవాదులను హతమార్చే దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా, పుల్వామా ఉగ్రదాడి మాస్టర్ మైండ్ హమ్జా బుర్హాన్ ఈ విధంగానే హతమయ్యాడు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్‌లో అతడ్ని గుర్తుతెలియని వ్యక్తులు కాల్చిచంపారు. జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన బుర్హాన్‌ను భారత్ 2022లో ఉగ్రవాదిగా ప్రకటించింది. ఉన్నత విద్యను అభ్యసించే వంకతో 2017లో పాకిస్థాన్‌కు వెళ్లిన బుర్హాన్... నిషేధిత ఉగ్రవాద సంస్థ అల్–బదర్‌లో చేరాడు. కొద్ది రోజుల్లోనే కమాండర్ స్థాయికి ఎదిగాడు. 2019 ఫిబ్రవరి 14న సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌ని లక్ష్యంగా



చేసుకొని ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులయ్యారు. ఈ ఘటన వెనుక పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నట్లు భారత నిఘా వర్గాలు గుర్తించాయి. దీనికి ప్రతీకారంగా భారత్ ఫిబ్రవరి 26న పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లి వైమానిక దాడులు చేసింది. బాలాకోట్‌లో జైషే మహ్మద్ ఉగ్ర స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. దీంతో పాక్ ప్రతీకార దాడులకు దిగడంతో ఇరు దేశాల సరిహద్దుల్లో ఉద్రిక్తతలు చెలరేగాయి. పాక్ యుద్ధ విమానాలతో చేసిన దాడులను భారత వాయుసేన సమర్థవంతంగా తిప్పికొట్టిం ది. ఇదిలా ఉండగా, 2023 నుంచి పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో లష్కరే తొయిబా (లామ), జైషే మహ్మద్ (జీవవీ), హిజ్బుల్ హతమార్చారు.

# 2000 సంవత్సరంలో నలుగురు అదృశ్యం.. కాలువ పూడికతో 26 ఏళ్ల తర్వాత బయటపడ్డ అసలు నిజం



**పంజాబ్ :** పంజాబ్‌లోని భక్రా కాల్వ 32 అడుగుల లోతుల్లో దాగివున్న ఒక విషాద రహస్యం ఎట ్టకేలకు 26 ఏళ్ల తర్వాత వెలుగులోకి వచ్చింది. నాడు వివాహ వేడుకకు వెళ్లి వస్తూ ప్రమా దవశాత్తు కాల్వలో మునిగిపోయిన మారుతీ ఓమ్నీ వ్యాన్.. అందులోని నలుగురి అస్థికలు తాజాగా లభ్యం కావడంతో మూడు కుటుం బాల పాతికేళ్ల సుదీర్ఘ వేదనకు, ఎదురు చూపు లకు కన్నీటి ముగింపు లభించింది. ప్రభుత్వ గాలింపులు ఆగిపోయినా ఆశ కోల్పోకుండా.. తమకున్న ఆస్తులను అమ్ముకుని మరీ ప్రైవేట్ డైవర్లతో వెతికించి సర్వస్వం కోల్పోయిన ఆ కుటుంబాలు ఇప్పుడు కన్నీరుమున్నీరు అవుతు న్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. 2000వ సంవత్సరం. పంజాబ్‌లోని రోపాల్ జిల్లా కోట్ల గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు.. ఒక ఎనిమిదేళ్ల చిన్నారి ఎంతో సంతోషంగా ఓ పెళ్లి వేడుకకు హాజరయ్యారు. తాము కొత్తగా కొను క్కున్న మారుతీ ఓమ్నీ వ్యాన్‌లో ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యారు. కానీ వారు ఇంటికి చేరలేదు. వారికి ఏం జరిగిందో, ఎక్కడికి వెళ్లిపోయారో ఎంత వెతికినా ఎవరికీ తెలియలేదు. పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు కూడా గుర్తించలేకపోయారు. ఇలా చూస్తుండగానే 26 ఏళ్లు గడిచిపోయాయి. అయితే తాజాగా వీరు ఏమయ్యారో తెలిసింది. ముఖ్యంగా పంజాబ్‌లోని భక్రా కాల్వ గర్భం ఆ ఘోర రహస్యాన్ని ఇన్నేళ్ల తర్వాత బయటపెట్టింది. కాల్వ లోతుల నుంచి తుప్పు పట్టి, అస్థిపంజరాలతో సహా ఆ ఓమ్నీ వ్యాన్ బయటపడటంతో ఆ కుటుంబాల పాతికేళ్ల సుదీర్ఘ వేదనకు, ఉత్కంఠకు తెరపడింది. 2000వ సంవత్సరం అక్టోబర్ 17వ తేదీన.. పంజాబ్‌లోని రోపాల్ జిల్లా కోట్ల గ్రామానికి చెందిన మున్నీ లాల్, తేజ్ రామ్, సుర్జిత్ సింగ్, సుర్జిత్ ఎనిమిదేళ్ల కుమారుడిని తీసుకుని ఓ పెళ్లికి వెళ్లారు. అక్కడే కొత్త దంపతులను ఆశీర్వదించి కడుపునిండా తినేసి తమ కొత్త మారుతీ ఓమ్నీ వ్యాన్‌లో ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యారు.

# 'లోన్ ఎగవేతదారుల ఫోన్లు లాక్ చేయడం కుదరదు': బ్యాంకులకు ఆర్‌బీఐ గట్టి షాక్.. కొత్త రూల్స్ ఇవే!

**న్యూఢిల్లీ :** బ్యాంకింగ్ రంగంలో లోన్ రికవరీ ఏజెంట్ల ఆగడాలకు, వేధింపులకు అడ్డుకట్ట వేస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక సంచలన ముసాయిదాను సిద్ధం చేసింది. పర్సనల్, కార్, హోమ్ లోన్ ఎగవేతదారుల మొబైల్ ఫోన్లను రిమోట్‌గా లాక్ చేసి బ్లాక్‌మెయిల్ చేసే పద్ధతులకు స్వస్తి పలకాలని బ్యాంకులకు గట్టి హెచ్చరికలు జారీ చేసింది. కస్టమర్ల ప్రైవసీని కాపాడుతూనే.. నిబంధనలు ఉల్లంఘించే బ్యాంకులపై గంటకు రూ.250 చొప్పున భారీ జరిమానా విధించేలా అత్యంత కఠినమైన ప్రతిపాదనలను తెరపైకి తెచ్చింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకుని సకాలంలో ఈఎంఐలు చెల్లించని వారిపై రికవరీ ఏజెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి ఇకపై వీల్లేదని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) తేల్చి చెప్పింది. ముఖ్యంగా బకాయిల వసూలు కోసం రుణగ్రహీతల మొబైల్ ఫోన్లను రిమోట్‌గా లాక్ చేయడం,




నిలిపి వేయడం వంటి దూకుడు చర్యలకు పాల్పడకుండా బ్యాంకులను నియంత్రించేందుకు ఆర్‌బీఐ సరికొత్త కఠిన నిబంధనలను ప్రతిపాదించింది. ఈ మేరకు లోన్ రికవరీ ప్రక్రియలో కస్టమర్ల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగకుండా ఉండేందుకు ఒక ముసాయిదాను సిద్ధం చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. ఆ రుణాల రికవరీకి మొబైల్ లాకింగ్ నిషిద్ధం..! సాధారణంగా బ్యాంకులు కారు లోన్లు, గృహ రుణాలు, వ్యక్తిగత రుణాల వసూళ్ల కోసం కస్టమర్ల మొబైల్ ఫోన్లను ఆపరేట్ కాకుండా లాక్ చేస్తున్నట్లు ఆర్‌బీఐ దృష్టికి వచ్చింది. దీనిపై రుణగ్రహీతల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తడంతో కేంద్ర బ్యాంకు రంగంలోకి దిగింది. తాజా ప్రతిపాదనల ప్రకారం.. పర్సనల్, కార్, హోమ్ లోన్ బకాయిల కోసం కస్టమర్ల ఫోన్లను రిమోట్‌గా లాక్ చేయడానికి వీల్లేదు. అయితే ఒకవేళ సదరు కస్టమర్ కేవలం మొబైల్ ఫోన్ కొనుగోలు చేయడం కోసమే లోన్ తీసుకుని, దానికి సంబంధించిన కిస్తీలు చెల్లించనట్లయితే.. అలాంటి సంద ర్భాల్లో మాత్రమే బ్యాంకులు ఆ మొబైల్‌ను రిమోట్‌గా లాక్ చేసుకు నేందుకు ఆర్‌బీఐ అనుమతించింది. 90 రోజుల గడువు.. గంటకు రూ.250 జరిమానా! మొబైల్ కొనుగోలు రుణాల ఎగవేత విషయంలోనూ బ్యాంకులు తక్షణమే ఫోన్లు లాక్ చేయడానికి వీల్లేదని ఆర్‌బీఐ వివరించింది. దానికి కూడా కొన్ని నిబంధనలు పెట్టింది. లోన్ ఈఎంఐ గడువు ముగిసిన తర్వాత కూడా 90 రోజుల పాటు ఎలాంటి చెల్లింపులు జరగనప్పుడు మాత్రమే ఫోన్ లాక్ చేయాలి. ఈ 90 రోజుల వ్యవధిలో సదరు కస్టమర్‌కు బ్యాంకు పలుమార్లు అధికారికంగా నోటీసులు పంపాలి. ఆ నోటీసులకు కస్టమర్ నుంచి ఎలాంటి స్పందన లేనప్పుడు మాత్రమే లాకింగ్ చర్యకు పూనుకోవాలి. ఒకవేళ కస్టమర్ బకాయిలను క్లియర్ చేస్తే.. కేవలం ఒక గంట వ్యవధిలోనే ఆ మొబైల్ ఫోన్ మళ్లీ పని చేసేలా బ్యాంకులు చర్యలు తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా ఫోన్‌ను డిజేబుల్ చేసినా, బకాయిలు కట్టాక గంటలోగా ఫోన్ సర్వీసులను పునరుద్ధరించడంలో విఫలమైనా.. బ్యాంకులే రివర్స్‌లో కస్టమర్‌కు గంటకు రూ.250 చొప్పున పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. రికవరీ ఏజెంట్ల ఆగడాలకు చెక్.. కాల్స్ రికార్డింగ్ తప్పనిసరి! రుణ వసూళ్ల పేరుతో రికవరీ ఏజెంట్లు కస్టమర్లను వేధించడాన్ని ఆర్‌బీఐ తీవ్రంగా తప్పుపట్టింది. ఇకపై బ్యాంకు ఉద్యోగులు కానీ, రికవరీ ఏజెంట్లు కానీ రుణగ్రహీతకు లేదా గ్యారెంటర్‌కు ఫోన్ చేసినప్పుడు రికార్డ్ చేయాలని స్పష్టం చేసింది.

# హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ భారీ డేటా సెంటర్ ఈ ఏడాదిలోనే ప్రారంభం!




**హైదరాబాద్ :** అంతర్జాతీయ ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్, హైదరబాద్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న అతిపెద్ద డేటా సెంటర్‌ను కొన్ని నెలల్లోనే అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహక ఏర్పాట్లు చేస్తోంది. దక్షిణ భారత ఐటీ హబ్ అయిన హైదరాబాద్‌లో ఈ భారీ డేటా సెంటర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ చందోక్ ఓ ఈవెంట్?లో వెల్లడించారు. దేశీయంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ అందిస్తున్న అజూర్ క్లౌడ్ సర్వీసెస్ తోపాటు, కోపైలెట్ 365 ఏఐ అసిస్టెంట్లకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.ప్రపంచంలో నే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఐటీ మార్కెట్లలో ఇండియా ముందంజలో ఉంది. ఇక్కడ 100 కోట్ల మందికి పైగా ఇంటర్నెట్ సేవల వినియోగదా రులున్నారు. స్కిల్స్ ఉన్నవారి లభ్యతా కూడా అధికంగా ఉంది. ఈ నేపథ్యంలోనే గతేడాది చివరిలో మైక్రోసాఫ్ట్ రూ.1.45 లక్షల కోట్ల భారీ పెట్టుబడి ప్లాన్‌ను ప్రకటించింది. ఇందులో అధిక మొత్తం హైదరాబాద్‌లోని డేటా సెంటర్ల విస్తరణకే పెట్టనుంది. ఇప్పటికే సంస్థకు పుణె, చెన్నై, ముంబయిలలో డేటా సెంటర్లు ఉన్నా, హైదరాబాద్‌లో నిర్మిస్తున్న డేటా సెంటర్ల సముదాయం అన్నింటికన్నా అతి పెద్ద దానిగా నిలవనుంది.మేం ఎంతో ముందున్నాం : దేశంలో కొత్తగా అమల్లోకి వచ్చిన డిజిటల్ వ్యక్తిగత డేటా రక్షణ చట్టం నిబంధనల ప్రకారం వినియోగదారుల డేటాను స్థానిక సర్వర్లలోనే భద్రపరచడం అనివార్యం. ఈ నేపథ్యంలోనే మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద భారీ డేటా సెంటర్ నిబంధనల అమలుకు ఎంతో కీలకం కానుంది. గూగుల్, అమెజాన్ వంటి సంస్థల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, మౌలిక వసతుల కల్పనలో తాము ఎంతో ముందున్నామని పునీత్ చందోక్ ధీమా వ్యక్తం చేశారు.మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యా ప్తంగా విడుదల చేస్తున్న పలు కీలక ఏఐ ఫీచర్ల రూపకల్పనలో ఇండియన్ ఇంజినీర్ల పాత్ర ఎంతో ఉందని చందోక్ వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌లో 22,000 మందికి పైగా ఎంప్లాయిస్ పనిచేస్తున్నారని, ప్రస్తుతం మార్కెట్లో ఆర్టిఫిషియల్ నిపుణులకు డిమాండ్ విపరీతంగా పెరిగిందని చెప్పారు. సరైన ప్రతిభావంతులను ఎంచుకోవడం ఐటీకీ సవాలుగా మారిందని ఆయన అభిప్రాయపడ్డా రు. ఈ సవాళ్లను అధిగమిస్తూనే భారత్‌లో ఏఐ విప్లవానికి మైక్రోసాఫ్ట్ సారథ్యం వహిస్తుందని పునీత్ ఆశాభావం వ్యక్తం చేశారు.

షాద్‌నగర్ పరిసరాల్లో : హైదరాబాద్ సమీపంలోని షాద్‌నగర్ (41 ఎకరాలు), మేకగూడ (22 ఎకరాలు) చందన్‌వెల్లిలో 53 ఎకరాల స్థలంలో మైక్రోసాఫ్ట్? సంస్థ తమ డేటా సెంటర్ల సముదాయాన్ని నిర్మిస్తోంది. సమీపంలోని కొత్తూర్, నందిగామ ప్రాంతాల్లో కూడా పలు స్థలాలు కొనుగోలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.ఐటీ దిగ్గజాల అండ : దేశీయ ఐటీ సంస్థలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్‌తో పాటు కాగ్నిజెంట్ వంటి సంస్థలు మైక్రోసాఫ్ట్ ఏఐ సేవలను భారీ స్థాయిలో ఇప్పటికే వినియోగిస్తున్నాయి. ఈ సంస్థలు ఒక్కోటి దాదాపు 50,000 కు పైగా కోపైలెట్ లైసెన్సులను కొనుగోలు చేశాయి. దీంతో మౌలిక వసతుల అవసరం మరింతగా పెరిగింది.

## మందుబాబులకు బిగ్ షాక్.. జూన్ 2 తర్వాత మద్యం ధరల పెంపు.. కమిటీ సిఫార్సులు



**హైదరాబాద్ :** తెలంగాణలో మద్యం ప్రియులకు షాక్ ఇచ్చే ందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెడీ అయినట్లు తెలుస్తోంది. త్వర లోనే రాష్ట్రంలో మందు, బీర్ల ధరలు పెరగనున్నాయని సమాచారం. రాష్ట్రంలో మద్యం ధరల పెరుగుదలకు సంబంధించి.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇప్పటికే సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీ తర్వాత.. అన్ని రకాల మద్యం ధరలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. మద్యం ధరలను పెంచాలని ఇప్పటికే తయారీ కంపెనీల నుంచి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది.అదే సమయంలో గతంలో పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమైన సమయంలోనే మద్యం ధరలను పెంచాలని మద్యం తయారీ కంపెనీలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే యుద్ధం ఎఫెక్ట్ సీసాల తయారీపైనా పడటంతో.. వాటి ధరలు పెరిగాయి. ఇక మద్యం ధరలో సీసాల తయారీ ఖర్చు ఎక్కువగా ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ ధరలు దాదాపు రెట్టింపు కావడంతో సీసాల తయారీ ఖర్చు 15 శాతం నుంచి 20 శాతం వరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో వాటికి అనుగుణంగా ధరలను పెంచాలని కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఇక అన్ని మద్యం బ్రాండ్లపై కనీసం 10 శాతం నుంచి 15 శాతం వరకు ధరలు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపడుతోంది. దీంతో సాధారణ, మీడియంధరలు కూడా భారీగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌ను కలిసిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్, మే 21:** కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. (గురువారం) రాజేం ద్రనగర్‌లోని ఐసీఏఆర్ ఐఐఎంఆర్‌లో కేంద్ర మంత్రిని కలిసిన తుమ్మల.. మొక్కజొన్న, జొన్న పంటలను పీఎస్ఎస్ స్కీంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి పీఎంఆర్‌కే వీవై-పీడీఎంసీ ఎంఐడీహెచ్‌పథకాల కింద ఉద్యానశాఖకు నిధుల కేటాయింపులు పెంచాలని వినతి చేశారు. ఈ రబీ సీజన్‌కు సంబంధించిన పొద్దుతిరుగుడు కొనుగోలు పరి మితిని 3,690 మెట్రిక్ టన్నుల నుంచి 15, 262 మెట్రిక్ టన్నులకు పెంచాలని కేంద్ర మంత్రిని మంత్రి తుమ్మల కోరారు. పామా యిల్‌పై ఉన్న దిగుమతి సుంకాన్ని పెంచేలా సంబంధిత మంత్రిత్వ శాఖతో మాట్లాడాలని మంత్రి తుమ్మల కోరారు. మంత్రి చేసిన విన తులపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సమగ్ర సమీక్ష నిర్వహించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

# మహిళల అణచివేతకు కుల-పితృస్వామ్య వ్యవస్థే కారణం: మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్, మే 21 :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసుపై కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ స్పందించారు. ఈ కేసుపై వస్తున్న వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సమానత్వానికి సమాజం ఇంకా చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించా రు. తెలంగాణలో పోక్సో కేసు తీవ్ర ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు.(గురువారం) గాంధీభవన్‌లో మీడియాతో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. ఈ కేసులో బాధితురాలిని నిందించడం కాదని.. నేరస్తుల పెంపకాన్ని ప్రశ్నించాలని అన్నారు.కుల సమూహంలో నష్టపోయేది మహిళలే..నిర్భయ ఘటన నుంచి ఇప్పటి వరకు బాధితురాలినే నిందించే ధోరణి మారలేదని మీనాక్షి నటరాజన్ విమర్శించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఫిర్యాదు నమోదవడంతో పలు ప్రశ్నలు ఎదురవుతున్నాయని తెలిపారు. కులాల ప్రకారం మహిళలను అణగదొక్కే పితృస్వామ్య వ్యవస్థ మరోసారి వెలుగులోకి వచ్చిందని ప్రస్తావించారు. కుల సమూహంలో నష్టపోయేది మహిళలేనని పెరియార్ వ్యాఖ్యలను గుర్తు చేశారు. బాలికల దుస్తులు, పెంపకంపై విమర్శలు చేయడం దారుణమని ధ్వజమెత్తారు. పితృస్వామ్య సమాజంలో అబ్బాయిల హింసాత్మక ప్రవర్తనను సాధారణంగా చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదు..కాంగ్రెస్‌లో తిరోగమన ఆలోచనలకు స్థానం లేదని మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. నీతి సూత్రాలు మాట్లాడేవారు ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. వ్యక్తులపై నిందలు కాదని.. పితృస్వామ్యంపై పోరాటమే అవసరమని వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. సామాజిక న్యాయం తర్వాత ఇప్పుడు లింగ న్యాయం కోసం కూడా పోరాడాలని చెప్పుకొచ్చారు. లింగ న్యాయం వర్ధిల్లాలని మీనాక్షి నటరాజన్ ఆకాంక్షించారు.

# మైనర్ బాలికను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారు



**హైదరాబాద్ :** తెలంగాణలోనే కాకుండా యావత్ దేశవ్యాప్తం గా తీవ్ర దుమారం రేపిన బండి భగీరథ్ కేసు.. ఇప్పుడు తెలంగాణ రాజకీయ పార్టీల మధ్య తీవ్ర మాటల యుద్ధానికి కారణం అవుతోంది. ఈ కేసులో బండి భగీరథ్‌ను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కాపాడుతున్నాయంటూ. బీఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవలె బండి భగీరథ్ కేసుపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. తాజాగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కేసులో మైనర్ బాలికను అడ్డుపెట్టుకుని కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ కేసులో తన కుమారుడిని తానే పోలీసులకు అప్పగించానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెబుతుండగా.. తామే అరెస్ట్ చేశామంటూ పోలీసులు ప్రకటించారు. దీంతో అసలు బండి భగీరథ్ అరెస్ట్‌కు సంబంధించి గత కొన్ని రోజులుగా తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ క్రమంలోనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను బండి సంజయ్ అప్పగించలేదని.. పోలీసులే అరెస్ట్ చేశారని.. క్లారిటీ ఇచ్చారు. పోక్సో కేసులో చట్ట ప్రకారమే బండి భగీరథ్ అరెస్ట్ జరిగిందని స్పష్టం చేశారు.బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో పోలీసులు పద్ధతి ప్రకారం దర్యాప్తు చేస్తున్నారని ఫిర్యాదు వచ్చిన వెంటనే భగీరథ్ కేసులో చర్యలు తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భగీరథ్ లొంగిపోలేదని పోలీసులు అతడిని అరెస్టు చేశారని స్పష్టం చేశారు. తనిఖీల్లో బండి భగీరథ్ దొరికాడని పోలీసులు చెప్పారని నేను పోలీసుల మాటలనే నమ్ముతున్నానని చెప్పారు. గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన..బండి భగీరథ్?పై నమోదైన పోక్సో కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు.. జడ్జిలుగా మారిపోయి.. తీర్పులు వెలువరిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోక్సో కేసులో బాధితుల పేర్లు, ఫోటోలు, వీడియోలు, ఇతర వివరాలు, కుటుంబ విషయాలు బయటికి చెప్పొద్దని, విడుదల చేయవద్దని.. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం ఆ బాలికను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అలా అవుతుందని ప్రశ్నించారు.ఇక ఈ కేసులో కేటీఆర్ తీరుపైనా సీఎం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బండి భగీరథ్ విషయంలో కేటీఆర్ ఒక మనిషిలా ప్రవర్తించడం లేదంటూ ఫైర్ అయ్యారు. రాజకీ యాలు కావాలంటే రాజకీయంగా కొట్లాడాలని కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి హితవు పలికారు. అంతే కానీ ఒక మైనర్‌ను అడ్డం పెట్టుకుని రాజకీ యంగా ఏదో సాధించామనే శాడిజం ఏంటని మండిపడ్డారు. కేటీఆర్ బావమరిది డ్రగ్స్ తీసుకున్నప్పుడు దొరికితే.. అతడ్ని అరెస్ట్ చేయాలని ఎందుకు డిమాండ్ చేయలేదని నిలదీశారు. ఆ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ కోడిపందేలు నిర్వహిస్తూ దొరికిపోయాడని.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీ నిర్వహించి.. అక్కడికి వెళ్లిన పోలీసులపై కాల్పులు జరిపారని.. అప్పుడు కేటీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. చట్టానికి గౌరవం ఇస్తామని చెప్తున్న కేటీఆర్.. వారిని ఎందుకు నిలదీశారు.ప్రభుత్వం నడుచుకు ంటుందని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. బండి భగీరథ్ కేసు చాలా సెన్సిటివ్ కేసని చెప్పి న రేవంత్ రెడ్డి.. ఈ కేసులోని సెక్షన్లు, అరెస్ట్, రిమాండ్, కోర్టులో ప్రభుత్వం తరఫున చేసిన వాదనల్లో ఎక్కడైనా లోపం ఉందా అని ప్రశ్నించారు. కేటీఆర్‌కు బండి సంజయ్‌కి మధ్య ఏదో పంచాయతీ ఉందని.. దాన్ని పిల్లల మీద పెట్టి..సాధించాలనుకుంటే ా అని ప్రశ్నించారు.

## ముఖ్యమంత్రిని నమ్మాలా..? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని నమ్మాలా..





**హైదరాబాద్ :** పోక్సో కేసు నిందితుడు బండి సాయి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారు.. రోడ్డు మధ్యలో అతన్ని కస్టడీలోకి తీసుకుని మేం అరెస్ట్ చేసినమని పోలీసులు చెప్తుంటే నేను పోలీసుల మాట నమ్మాలా..? రాజకీయ నాయకులా మాట నమ్మాలా అంటూ సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేయడంపై బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించా రు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మేం బండి సాయి భగీరథ్‌ను మేం అరెస్ట్ చేశామని అంటు న్నారు. మరోవైపు నేనొక బాధ్యతాయుతమైన మంత్రిగా, రాజకీయ నాయకుడిగా నా కొడుకును నేనే నా లాయర్ల ద్వారా పోలీసులకు సరెండర్ చేశానని చాలా స్పష్టంగా బండి సంజయ్ ట్వీట్ల మీద ట్వీట్లు పెడుతున్నారు. తర్వాత నిన్న కూడా బండి సంజయ్ బీజేపీ పార్టీ ఆఫీసుకు పోయి అదే మాట చెప్పారు. కానీ సీఎం మాత్రం ఇవాళ లతీసుకొస్తుండు.. మేం బండి సాయి భగీరథ్‌ను అరెస్ట్ చేశాం. అతడు లొంగిపోలేదు అంటున్నారు. మరి ఇప్పుడు ముఖ్యమంత్రిని నమ్మలా..? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని నమ్మాలా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. బండి సాయి భగీరథ్ మీద మే 8న కేసు నమోదైంది. దాని తర్వాత పోక్సో సెక్షన్ల కింద కేసు నమోదు చేశాం. ఆ తర్వాత బండి సాయి భగరీథ్‌ను పట్టుకునేందుకు రకరకాల పోలీస్ బృందాలను ఢిల్లీకి, హైదరాబాద్‌కు, కరీంనగర్‌కు పంపించాం. అరెస్ట్ చేశామం టున్నరు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేస్తే ఆయన చుట్టూ ఉండేవాళ్లు ఎస్‌వోటీ పోలీసులుండాలి.

## మెదక్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం.. ఎనిమిది కార్లు దగ్ధం



**మెదక్, మే 21 :** మెదక్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. తూప్రాన్ సమీపంలో జాతీయ రహదారి చీఎ-44పై ప్రయాణిస్తున్న కంటైనర్ లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మహారాష్ట్ర వైపు నుంచి హైదరాబాద్‌కు వస్తున్నఈ కంటైనర్ లారీ అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఎనిమిది కార్లు దగ్ధం..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లారీలో కొత్తగా తరలిస్తున్న ఎనిమిది మారుతీ కార్లు ఉన్నాయి. మంటలు ఒక్కసారిగా వ్యాపించి కంటైనర్‌తో పాటు అన్ని కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు ఎగిసిపడటంతో జాతీయ రహదారిపై భయాందోళన వాతావరణం నెలకొంది. స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదం కారణంగా చీఎ-44పై కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భద్రతా చర్యల్లో భాగంగా హైదరా బాద్ వైపు వెళ్లే వాహనాలను పోలీసులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చే విషయం. అయితే కోట్ల రూపాయల ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ లేదా సాంకేతిక లోపం వల్లే ఈ మంటలు చెలరేగి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# ఎండ దెబ్బకు అట్టుడుకుతున్న తెలంగాణ - 19 జిల్లాల్లో 46 డిగ్రీలకుపైగా టెంపరేచర్స్



**హైదరాబాద్ :** భానుడి సెగతో తెలంగాణ అట్టుడుకుతోంది. అధిక వేడితో కూడిన వడగాలులకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. బుధవారం రాష్ట్రంలో అత్యధికంగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో 46.5, హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో 46.4, కరీంనగర్ జిల్లా చొప్పదండిలో 46.4 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవ్వడం కలవరపాటు పెడుతోంది. మొత్తం 33 జిల్లాల్లోనూ 40.5 డిగ్రీలకన్నా ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉన్నాయి. అత్యల్పంగా వనపర్తి జిల్లాలోని చిన్నంబావి గ్రామంలో 40.5 డిగ్రీలు ఉంది. అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లిన వారు వడదెబ్బ బారిన పడుతున్నారు. బుధవారం ఒక్కరోజే ఇలా వడదెబ్బ బారిన పడి ఏకంగా 11 మంది మృతిచెందారు. వీరిలో రైతులు, ఉపాధి హామీ కూలీలే ఉండటం గమనార్హం.పలుచోట్ల పదేళ్ల రికార్డులు దాటేసి : సూర్యుడి ఉగ్రరూపంతో పలుచోట్ల గత పదేళ్ల మే నెల రికార్డులు బద్దలు అయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదేళ్ల మే నెలలో అత్యధిక ఉష్ణోగ్రత రికార్డు 2019 మే 24, 29, 30 తేదీల్లో 46.3 డిగ్రీలుండగా బుధవారం దానిని అధిగమించి దిలావర్‌పూ ర్‌లో 46.5 డిగ్రీలు నమోదైంది. అలాగే హనుమకొండలో గత పదేళ్ల రికార్డు 2017 మే 22, 23 తేదీల్లో 45 డిగ్రీలుంటే తాజాగా 46.4 డిగ్రీలతో ఊహించని కొత్త రికార్డు నమోదైంది. కుమురం భీం ఆసిఫాబాద్, జనగామ జిల్లాల్లో తీవ్ర వడగాలులు, ఇతర జిల్లాల్లో వడగాలులు వీచినట్లు హైదరాబాద్? వాతావరణశాఖ తెలిపింది.సాధారణంకన్నా 6.5 డిగ్రీలకు మించి అదనంగా ఉష్ణోగ్రత నమోదైతే తీవ్ర వడగాలులు, 4.5 డిగ్రీలకు మించి అదనంగా ఉంటే వడగాలులు వీస్తున్నట్లు వాతావరణశాఖ చెబుతోంది. గురువారం నుంచి 25వ తేదీ వరకు రాష్ట్రంలో పలుచోట్ల వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. పగలు ఎండవేడి సమయంలో బయట తిరగద్దొని ప్రజలకు సూచించింది. అలాగే ఆంధ్రప్రదేశ్?లోని పల్నాడు(గుంటూరు) జిల్లా పిడుగురాళ్లలో అత్యధికంగా 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.మరింత ముందుకు నైరుతి రుతుపవనాలు : ఎండల వేడి పెరిగినా నైరుతి రుతుపవనాల రాక ఆశాజనకంగా ఉందని వాతావరణశాఖ పేర్కొంది. రాబోయే 3, 4 రోజుల్లో తూర్పు, మధ్య బంగాళాఖాతం పేర్కొంది. మరోవైపు భూమికి 900 మీటర్ల ఎత్తులో ఉత్తర్‌ప్రదేశ్ నుంచి ఉత్తర తెలంగాణ వరకూ ఉపరితల ద్రోణి ఏర్పడినట్లు తెలిపింది. దీనికారణంగా తెలంగాణలో అక్కడక్కడ గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశాలు సైతం ఉన్నట్లు వివరించింది.ఎండల ధాటికి విగతజీవులై : ఎండల ధాటికి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపురానికి చెందిన రైతు సామ లచ్చిరెడ్డి(58), కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన దివ్యాంగుడు గాజర్ల సతీష్(45), సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం ముక్కుడుదేవులపల్లికి చెందిన బోడ లింగరాజు (34), ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీ శ్రీపతి లక్ష్మీ(60), కనుకుంట్ల కనకయ్య(77) మృతిచెందారు. లింగాలఘనపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన పల్లాటి భిక్షపతి(65), ములుగులో మున్సిపాలిటీ కార్మికుడిగా పనిచేస్తున్న బోడ సాంబయ్య(43), మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లికి చెందిన ఉపాధిహామీ కూలీ నేరళ్ల ), రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లికి చెందిన రైతు లచ్చవ్వ(58), వేములవాడ మండలం ఆరెపల్లికి చెందిన రాజిరెడ్డి(60), ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ నాయిని పొచ్చన్న(30)లు ప్రాణాలు కోల్పోయారు.

# అహ్మదాబాద్‌లో అసలైన పోరు.. గుజరాత్‌కి గెలిస్తే క్వాలిఫైయర్-1 బెర్త్ కన్ఫార్మ్

ఐపీఎల్‌లో ఈ రోజు గుజరాత్ టైటాన్స్ - చెన్నై సూపర్ కింగ్స్ మధ్య రసవత్తర పోరు జరగనుంది. అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ లైవ్ స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించొచ్చు. హెడ్ టు హెడ్ రికార్డులలో గుజరాత్ టైటాన్స్ 5 - 4తో లీడ్‌లో కొనసాగుతోంది. ఈ సీజన్‌లో ఇరు జట్లు ఒక మ్యాచ్‌లో తలపడగా.. అందులోనూ గుజరాతే విజయం సాధించింది.ఐపీఎల్ 2026లో భాగంగా 66వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ - చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడుతున్నాయి. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ లైవ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించొచ్చు.



గుజరాత్ - చెన్నై ఇరు జట్లకి ఈ మ్యాచ్ చాలా కీలకం. ప్లే ఆఫ్స్ ఆశలు సజీవం చేసుకోవాలంటే చెన్నై సూపర్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో కచ్చితంగా గెలిచి తీరాల్సిందే. మరోవైపు క్వాలిఫైయర్ -1లో ఆడే అవకాశం దక్కించుకోవాలంటే గుజరాత్ టైటాన్స్ కూడా ఈ మ్యాచ్‌లో విజయం సాధించాల్సిందే. దాంతో ఈ మ్యాచ్ రసవత్తరంగా సాగడం ఖాయం.ఈ ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ వరుస విజయాలతో ప్లే ఆఫ్స్ బెర్త్ కన్ఫార్మ్ చేసుకోగా.. పదో స్థానం నుంచి సీజన్‌కు ముగింపు పలుకుతుంది అనుకున్న చెన్నై సూపర్ కింగ్స్ అద్భుతమైన కమ్ బ్యాక్‌తో ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. పాయింట్ల పట్టికలో గుజరాత్ టైటాన్స్ రెండో స్థానంలో కొనసాగుతుండగా.. ఐదో స్థానం నుంచి చెన్నై సూపర్ కింగ్స్ ఏడో స్థానానికి పడిపోయింది.ఐపీఎల్ చరిత్రలో గుజరాత్ టైటాన్స్ - చెన్నై సూపర్ కింగ్స్ మొత్తం 9 మ్యాచ్‌లలో తలపడ్డాయి. అందులో ఇరు జట్లు పోటాపోటీగా ఆడగా గుజరాత్ ఐదు, చెన్నై సూపర్ కింగ్స్ నాలుగు మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఈ సీజన్‌లో ఆడిన ఒక్క మ్యాచ్‌లో కూడా గుజరాతే విజయం సాధించింది. చెన్నై హోం గ్రౌండ్ చెపాక్‌లో ఆ జట్టును ఓడించి గుజరాత్ విజిల్స్ మోత మోగించింది. దాంతో గుజరాత్ హోం గ్రౌండ్‌లో ఆ జట్టును ఓడించాలని సీఎస్కే చూస్తోంది.గుజరాత్ టైటాన్స్ జట్టు అంచనాసాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), జోస్ బట్లర్, నిషాంత్ సింధూ, వాషింగ్టన్ సుందర్, రాహుల్ తెవాటియా, జేసన్ హోల్డర్, రషీద్ ఖాన్, అర్షద్ ఖాన్, కగిసో రబడా, ఆర్.సాయి కిశోర్, మొహమ్మద్ సిరాజ్.చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అంచనా సంజూ శాంసన్, రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), ఉర్విల్ పటేల్, కార్తీక్ శర్మ, డివాల్డ్ బ్రెవిస్, శివమ్ దూబే, ప్రశాంత్ వీర్, అకేలా హోసెన్, నూర్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్, స్పెన్సర్ జాన్సన్, ముకేశ్ చౌదరి.

# ఆఖరి అవకాశం.. గుజరాత్‌పై భారీ విక్టరీ సాధిస్తే ప్లే ఆఫ్స్ ఛాన్స్, కానీ ఇలా జరిగితేనే సాధ్యం!

ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ ఈ రోజు తన చివరి మ్యాచ్ ఆడనుంది. 12 పాయింట్లతో ఏడో స్థానంలో కొనసాగుతున్న చెన్నై సూపర్ కింగ్స్ ఇవాళ జరిగే మ్యాచ్‌లో విజయం సాధిస్తే నాలుగు కానీ, ఐదో స్థానంలోకి కానీ రావొచ్చు. గుజరాత్‌పై భారీ విజయం సాధిస్తే రన్‌రేట్ మెరుగుపడి నాలుగో స్థానంలోకి వస్తుంది. లేకపోతే ఐదో స్థానంలో ఉంటుంది. ఒకవేళ ఓడిపోతే ఇక సీజన్ నుంచి ఎలిమినేట్ అయినట్టే.ఐపీఎల్ 2026 లీగ్ మ్యాచ్‌లు దాదాపు ముగింపునకు వచ్చాయి. ఈ వారంలో ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టే జట్ల ఫైనల్ జాబితా కూడా సిద్ధం కానుంది. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై కాగా.. ఆఖరి స్థానం కోసం ఐదు జట్లు పోటీపడుతున్నాయి. అందులో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఇవాళ్టితో ఆఖరి అవకాశం.అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ ఇవాళ తలపడనుంది. లీగ్ స్టేజ్ మ్యాచ్‌లలో ఇరు



జట్లకి ఇదే ఆఖరి మ్యాచ్. గుజరాత్ టైటాన్స్ ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా.. చెన్నై సూపర్ కింగ్స్ ఇంకా పోరాడుతూనే ఉంది. గుజరాత్‌తో జరిగే ఆఖరి మ్యాచ్‌లో గెలిస్తే సీఎస్కే తన ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోవచ్చు. అయితే, అదే సమయంలో ఇతర జట్ల మీద కూడా ఆధారపడాల్సి ఉంది. ఈ సీజన్‌లో తొలి మూడు మ్యాచ్‌లలో ఓటమిపాలైన చెన్నై సూపర్ కింగ్స్.. ఆ తర్వాత నుంచి కమ్ బ్యాక్ ఇచ్చింది. పాయింట్ల పట్టికలో పదో స్థానం నుంచి మెల్లిగా పైకి వచ్చి ఐదో స్థానానికి స్థిరపడింది. అయితే, అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేక సన్‌రైజర్స్‌పై ఓటమిపాలయింది. దాంతో ఇప్పుడు 13 మ్యాచ్‌లలో 12 పాయింట్లతో ఏడో స్థానంలో కొనసాగు తోంది.ప్లే ఆఫ్స్ రేసులో చెన్నై సూపర్ కింగ్స్ కొనసాగాలంటే గుజరాత్ టైటాన్స్‌తో ఇవాళ జరగనున్న మ్యాచ్‌లో విజయం సాధిం చాల్సిందే. ఈ మ్యాచ్‌లో సీఎస్కే కనీసం 20 పరుగులకు పైగా తేడాతో గెలిస్తే నెట్ రన్‌రేట్ మెరుగుపడుతుంది. అదే సమయంలో పంజాబ్ కింగ్స్ తన చివరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయి ంట్స్‌పై ఓడిపోవాలి. రాజస్థాన్ రాయల్స్ కూడా ముంబై ఇండియన్స్‌పై చిత్తుగా ఓడాలి. దాంతో పాటు 13 పాయింట్లతో ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్ ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఓడిపోవాలి. ఇలాంటి సందర్భంలో మాత్రమే చెన్నై సూపర్ కింగ్స్‌కి ప్లే ఆఫ్స్ చేరుకునే అవకాశం ఉంటుంది.

# మనీష్ పాండే ది మాస్టర్ క్లాస్ బ్యాటర్.. 12 ఏళ్ల తర్వాత ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు!

ఈడెన్ గార్డెన్స్ వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మనీష్ పాండే మాస్టర్ క్లాస్ ఇన్నింగ్స్‌తో కోల్‌కతా నైట్ రైడర్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అందుకుగాను మనీష్ పాండేకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. మనీష్ పాండే చివరిసారిగా 2014లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోగా.. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే అందుకున్నాడు. ఓవరాల్‌గా మనీష్ పాండే తన కెరీర్‌లో మూడు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు సొంతం చేసుకున్నాడు.క్రికెట్‌లో ఒక మాట అంటారు క్లాస్ ఈజ్ పర్మినెంట్ అని. ఆ మాటకు మనీష్ పాండే కరెక్ట్‌గా స్యూట్ అవుతాడు. 2008 నుంచి ఇప్పటి వరకు ఐపీఎల్‌లో కొనసాగుతున్న అతికొద్ది మంది ప్లేయర్లలో మనీష్ పాండే ఒకడు. విరాట్ కోహ్లి సహచరుడు అయిన పాండే.. 2009లోనే ఆర్సీబీ తరఫున ఐపీఎల్ సెంచరీ చేసి సంచలనం సృష్టించాడు. అప్పటి నుంచి అదే



ఫామ్ కొనసాగిస్తూ.. ఇప్పటికీ మ్యాచ్ విన్నింగ్ నాక్స్‌తో అదరగొడుతున్నాడు.ఐపీఎల్ 2026 ముంబై ఇండియన్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో మనీష్ పాండే తన క్లాస్ ఇన్నింగ్స్‌తో కేకేఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆరంభంలోనే వికెట్లు పడినా మిడిల్ ఓవర్లలో మ్యాచ్‌ని నిలబెట్టాడు. 33 బంతుల్లో ఆరు ఫోర్లతో 45 పరుగులు చేశాడు. హాఫ్ సెంచరీకి దగ్గరగా ఉన్న సమయంలో జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కీలక ఇన్నింగ్స్ ఆడినందుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

2014 ఐపీఎల్ ఫైనల్ తర్వాత మనీష్ పాండే ఆడిన అద్భుత ఇన్నింగ్స్ కూడా ఇదే కావడం విశేషం. 2014 ఫైనల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫునే ఆడిన మనీష్ పాండే ఏడో స్థానంలో బ్యాటింగ్‌కి దిగి ఓడిపోయిందనుకున్న మ్యాచ్‌ని గెలిపించాడు. 50 బంతుల్లో ఏడు ఫోర్లు, 6 సిక్సర్లతో 94 పరుగులతో కేకేఆర్‌ను గెలిపించడమే కాకుండా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కూడా సొంతం చేసుకున్నాడు. 2014 ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న మనీష్ పాండే.. మళ్లీ 12 ఏళ్ల తర్వాత అదే కేకేఆర్ జట్టులో ఉండి కీలక ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్నాడు. ఓవరాల్‌గా మనీష్ పాండేకి ఇది మూడో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు. 2009లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడిన సమయంలో సెంచరీ చేసి సంచలనం సృష్టించాడు. ఆ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. అప్పటికి ఐపీఎల్‌లో తొలి సెంచరీ చేసిన పాండేనే నిలవడం విశేషం.

# 3 నెలల్లోనే రూ. 5.6 లక్షల కోట్ల లాభం.. ప్రపంచంలోనే టాప్ కంపెనీ రూ. 7.70 లక్షల కోట్ల షేర్ బైబ్యాక్!

ఎన్విడియా.. ప్రస్తుతం ప్రపంచంలోనే మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా అతిపెద్ద కంపెనీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ టెక్ దిగ్గజం, చిప్ మేకర్.. తాజాగా 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ఫలితాల్ని ప్రకటించింది. అక్కడ ఫిబ్రవరి- ఏప్రిల్ తొలి త్రైమాసికంగా ఉంటుంది. ఈ సమీక్షా త్రైమాసికంలో సంస్థ నికర లాభం రికార్డు స్థాయిలో 58.3 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది భారత కరెన్సీలో చూస్తే ఏకంగా రూ. 5.6 లక్షల కోట్లకుపైనే ఉంటుంది. 3 నెలల్లోనే ఈ స్థాయిలో లాభాల్ని నమోదు చేసి.. వాల్ స్ట్రీట్ అంచనాల్ని మించేసింది. తమ హై ఎండ్ ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్‌చిప్స్‌కు విపరీతమైన డిమాండ్ నేపథ్యంలో లాభాలు భారీగా పెరిగాయి. ఇంకా ఏఐ మౌలిక సదుపాయాల విస్తరణ కూడా వేగవంతం కావడంతో డేటా సెంటర్ విభాగం నుంచి ఆదాయం భారీగా పెరిగింది .అంతకుముందు ఇదే సమయంతో పోలిస్తే



లాభం ఏకంగా మూడింతలకుపైగా పెరగడం విశేషం. అంతకుముందు ఇదే త్రైమాసికంలో లాభం కేవలం 18.8 బిలియన్ డాలర్లుగానే ఉండేది. లాభాన్ని మరో విధంగా ఒక్కో ఈక్విటీ షేరుపైనే 2.39 డాలర్ల చొప్పున ఆర్జించింది. ఇక సంస్థ ఆదాయం 81.62 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది భారత కరెన్సీలో చూస్తే రూ. 8.20 లక్షల కోట్లకుపైనే ఉంది. ఆదాయం కూడా ఏకంగా 85 శాతం పెరిగింది.ఫలితాల్ని ప్రకటించిన నేపథ్యంలో ఎన్విడియా షేరు డాలర్ల వద్ద ఉంది.

# హార్దిక్ పాండ్యా రీ ఎంట్రీ, ముంబై డిజాస్టర్ బ్యాటింగ్.. పరువు కాపాడిన కార్బిన్ బాష్!



మొన్నటి వరకు భారీ స్కోర్ చేసుకుంటూ వచ్చి, పంజాబ్ కింగ్స్‌ను చిత్తు చేసిన ముంబై బ్యాటర్లు కేకేఆర్‌పై చతికిలపడ్డారు. చెన్నై సూపర్ కింగ్స్‌పై ఓటమి తర్వాత మూడు మ్యాచ్‌లు జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. ఆఖరి మూడు మ్యాచ్‌లలో రెండు విజయాలు సాధించిన ముంబై.. కోల్‌కతాపై దారుణంగా విఫలమయ్యారు. పవర్ ప్లేలో కేవలం 41 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన ముంబై.. ఆ తర్వాత కోలుకోలేకపోయింది. ఆఖర్లో కార్బిన్ బాష్ 18 బంతుల్లో 32 పరుగులు చేసి ముంబై పరువు కాపాడాడు.డూ ఆర్ డై మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బౌలర్లు చెలరేగారు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు కెప్టెన్ అజింక్య రహానే బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్‌కి వచ్చిన ముంబై ఇండియన్స్ పరుగులు తీయడానికి అష్టకష్టాలు పడింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోయింది. చేతుల్లోకి వచ్చిన మ్యాచ్‌ని కేకేఆర్ బౌలర్లు కూడా చేజారకుండా కాపాడుకుంటూ వచ్చారు. ఆఖర్లో కార్బిన్ బాష్ సిక్సర్లు, ఫోర్లతో చెలరేగడంతో ముంబై ఇండియన్స్ 140 పరుగులు దాటగలిగింది.ముంబై ఇండియన్స్‌కి ప్రతిసారీ మంచి ఆరంభం ఇచ్చే ర్యాన్ రికెల్టన్ ఈ మ్యాచ్‌లో విఫలమయ్యాడు. ఏడు బంతులు ఆడి కేవలం 6 పరుగులు చేసి అవుటయ్యాడు. నమన్ ధీర్ కూడా రికెల్టన్ అవుటైన అదే ఓవర్‌లో వికెట్ కోల్పోయాడు. దాంతో ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి కామెరూన్ గ్రీన్ కేకేఆర్‌కు మంచి ఆరంభాన్ని ఇచ్చాడు. నాలుగో ఓవర్‌లో సౌరభ్ దూబే బౌలింగ్‌లో రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ కూడా వికెట్లు కోల్పోవడంతో 5.3 ఓవర్లలోనే 41 పరుగులకే ముంబై ఇండియన్స్ నాలుగు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత వర్షం పడటంతో మ్యాచ్ ఆలస్యంగా మొదలైనా ముంబై బ్యాటింగ్‌లో ఎలాంటి మార్పు లేదు.పవర్ ప్లేలోనే మ్యాచ్‌ని కోల్పోయాం అనుకున్న ముంబైని కెప్టెన్ హార్దిక్ పాండ్యా - తిలక్ వర్మ కాసేపు ముందుకు తీసుకెళ్లారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 49 బంతుల్లో 43 పరుగులు జోడించారు. 32 బంతులు ఆడిన తిలక్ వర్మ కేవలం ఒక్క సిక్సర్ మాత్రమే బాది 20 పరుగులు చేసి అవుటయ్యాడు. తిలక్ అవుటైన కొద్దిసేపటికే 27 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్సర్ బాదిన హార్దిక్ పాండ్యాను కూడా సునీల్ నరైన్ గూగ్లీతో క్లీన్ బౌల్డ్ చేసేశాడు. దాంతో ముంబై 15.2 ఓవర్లలో 95 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది.ఆఖర్లో విల్ జాక్స్ బ్యాట్‌తో పరుగులు రాబడుతున్న సమయంలో అనవసర రన్‌కి ప్రయత్నించి రనౌట్ అయ్యాడు. విల్ జాక్స్ 7 బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్‌తో 14 పరుగులు చేశాడు.

# ఐపీఎల్ సెకండ్ హాఫ్‌లో కేకేఆర్ మాస్ కమ్‌బ్యాక్.. ఆఖరి 7 మ్యాచ్‌లలో 6 విజయాలు!

ఈ సీజన్‌లో పడి పైకి లేచిన ఏకైక జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్. మిగతా జట్లకి కూడా ఆరంభంలో ఓటములు వచ్చినా ఆ వెంటనే కమ్ బ్యాక్ ఇచ్చాయి. కానీ కేకేఆర్ తొలి ఆరు మ్యాచ్‌లలో ఒక్క విజయం కూడా నమోదు చేయలేదు. ఆ తర్వాత ఏడు మ్యాచ్‌లలో ఏకంగా ఆరు విజయాలు సాధించి మాస్ కమ్ బ్యాక్ ఇచ్చింది. ప్రస్తుతం 13 పాయింట్లతో ప్లే ఆఫ్స్ ఆశలు సజీవం చేసుకుంది.ఐపీఎల్ 2026లో భారీ అంచనాలతో అడుగుపెట్టిన కోల్‌కతా నైట్ రైడర్స్.. ఫస్ట్ హాఫ్‌లో జీరోగా మిగిలి, సెకండ్ హాఫ్‌లో మాస్ కమ్ బ్యాక్ ఇచ్చింది. తొలి ఆరు మ్యాచ్‌లలో కనీసం ఒక్కటంటే ఒక్క మ్యాచ్‌లో కూడా గెలవని కోల్‌కతా.. ఆ తర్వాత హ్యాట్రిక్ విక్టరీలతో ఆఖరి ఏడు మ్యాచ్‌లలో ఆరు విజయాలు సాధించింది. ఇప్పుడు ఏకంగా ప్లే ఆఫ్స్ రేసులో అడుగుపెట్టేందుకు ఉవ్విళ్లూరుతోంది.ఐపీఎల్ 2025 మినీ వేలంలో భారీ పర్సుతో మంచి మంచి ప్లేయర్లను కొనుగోలు



చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ .. సీజన్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది. ముంబై ఇండియన్స్‌తో మొదలైన ఓటమి గుజరాత్ టైటాన్స్ వరకూ కొనసాగింది. తొలి ఆరు మ్యాచ్‌లలో ఒక్కటంటే ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించలేదు. పంజాబ్‌తో మ్యాచ్ రద్దవడంతో లక్కీగా ఒక పాయింట్ దక్కింది.అయితే, విజయం కోసం ఎంతో స్ట్రగుల్ పడిన కేకేఆర్‌కు ఈ సీజన్‌లో తన ఏడో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై తొలి విజయం దక్కింది. అక్కడి నుంచి కేకేఆర్ వెనుదిరిగి చూసుకోలేదు. లక్నోతో జరిగిన హై ఓల్టేజ్ మ్యాచ్‌లో సూపర్ ఓవర్‌లో విజయం దక్కించుకుంది. సన్‌రైజర్స్‌ను వాళ్ల హోం గ్రౌండ్‌లోనే ఓడించి రివేంజ్ తీర్చుకుంది. ఢిల్లీని 8 వికెట్ల తేడాతో చిత్తు చిత్తు చేసింది. మధ్యలో ఆర్సీబీపై ఓడిపోయిన ఆర్సీబీ.. ఆ తర్వాత వెంటవెంటనే గుజరాత్, ముంబైపై గ్రాండ్ విక్టరీ సాధించింది.సీజన్ ఫస్ట్ హాఫ్‌లో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్.. ఇప్పుడు ఏకంగా ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. ప్రస్తుతం 13 మ్యాచ్‌లు ఆడిన కోల్‌కతా నైట్ రైడర్స్ ఆరు విజయాలతో 13 పాయింట్లు సాధించింది. పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి ఎగబాకింది. కేకేఆర్ తన చివరి మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై భారీ విజయం సాధిస్తే ప్లే ఆఫ్స్‌కు అవకాశం ఉంటుంది. అదే సమయంలో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తమ చివరి మ్యాచ్‌లలో ఓటమిపాలవ్వాలి. మరి కేకేఆర్‌కు అదృష్టం కలిసొస్తుందో లేదో
వేచి చూడాలి మరి!

# ఎల్ఐసీకి కళ్లుచెదిరే లాభాలు.. ప్రీమియంలతోనే 3 నెలల్లో లక్షల కోట్ల ఆదాయం.. రూ. 10 డివిడెండ్ ప్రకటన

ప్రభుత్వ రంగ అతిపెద్ద జీవిత బీమా సంస్థ.. ఎల్ఐసీ గురువారం రోజు తన ఆఖరి త్రైమాసికం ఫలితాల్ని ప్రకటించింది. నికర లాభం ఏకంగా 23 శాతం పెరిగి రూ. 23,467 కోట్లుగా నమోదైంది. నికర ప్రీమియం వసూళ్లు రూ. 1.65 లక్షల కోట్లకు చేరాయి. ఇదే సమయంలో సంస్థ.. షేర్ హోల్డర్లకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 10 చొప్పున ఫైనల్ డివిడెండ్ కూడా ప్రకటించింది.భారత్‌కు చెందిన లిస్టెడ్ కంపెనీలు అన్నీ 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం ఫలితాల్ని ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ముందుగా ఎప్పటిలానే టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఫలితాలు వెల్లడించగా.. తర్వాత ఇతర ఐటీ, ఫార్మా, బ్యాంకింగ్ సంస్థలు కూడా విడుదల చేశాయి. ఇప్పుడు ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద




బీమా సంస్థ.. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనవరి- మార్చి త్రైమాసికం ఫలితాల్ని మే 21న విడుదల చేసింది. 3 నెలల సమీక్షా త్రైమాసికంలో నికర లాభం రూ. 23,467 కోట్లుగా వచ్చింది. ఇది అంతకుముందు ఇదే సమయంతో పోలిస్తే ఏకంగా 23 శాతం అధికం కావడం విశేషం. అంతకుముందు ఏడాది క్యూ4లో లాభం రూ. 19,039 కోట్లుగా ఉంది.ఇక సమీక్షా త్రైమాసికంలో ఎల్ఐసీకి ప్రీమియంల ద్వారా నికర వసూళ్లు రికార్డు స్థాయిలో రూ. 1.65 లక్షల కోట్ల మేర ఆదాయం రావడం విశేషం. ఇది అంతకుముందు చూస్తే రూ. 1.47 లక్షల కోట్లుగానే ఉంది. ఇక్కడ ప్రీమియం ఆదాయం దాదాపు 10 శాతానికిపైగా పెరిగిందని చెప్పొచ్చు.

ఎల్ఐసీ ఫలితాలు- హైలైట్స్‌ఫస్ట్ ఇయర్ ప్రీమియం ఆదాయం రూ. 13,009 కోట్లుగా ఉండగా.. రెనివల్ ప్రీమియం ఇన్‌కం రూ. 82,233 కోట్లుగా నమోదైంది.

ఇన్వెస్ట్‌మెంట్ల నుంచి ఆదాయం 17 శాతం పెరిగి రూ. 1.09 లక్షల కోట్లకు చేరుకుంది.పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి.. ఎల్ఐసీ లాభం రూ. 57,453 కోట్లుగా వచ్చింది.

నికర ప్రీమియం ఆదాయం 10 శాతం పెరిగి రూ. 5.38 లక్షల కోట్లకు చేరుకున్నాయి.ఎల్ఐసీ నిర్వహణలోని ఆస్తుల విలువ రూ. 53.68 లక్షల కోట్లుగా ఉన్నాయి.

ఇదే సమయంలో ఎల్ఐసీ.. తమ షేర్ హోల్డర్లకు మరో శుభవార్త చెప్పింది. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తుది డివిడెండ్ కూడా ప్రకటించింది. ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 10 చొప్పున డివిడెండ్ చెల్లించనున్నట్లు తెలిపింది. దీనికి రికార్డ్ డేట్ ఇంకా ప్రకటించలేదు. ఆ డేట్ లోపు ఎల్ఐసీ షేర్లు కలిగి ఉన్న వారు.. డివిడెండ్ డబ్బులు పొందేందుకు అర్హులు అని చెప్పొచ్చు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో మాత్రం డివిడెండ్ రూ. 12 చొప్పున చెల్లించింది.

ఇక స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ముగిసిన తర్వాత ఎల్ఐసీ ఫలితాలు విడుదల కాగా.. షేరులో పెద్దగా మార్పు లేదు. మే 21న ఎల్ఐసీ స్టాక్ ధర స్వల్పంగా 0.43 శాతం పెరిగి రూ. 804 వద్ద స్థిరపడింది. మార్కెట్ విలువ రూ. 5.06 లక్షల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 980 కాగా.. కనిష్ఠ ధర రూ. 721.50 గా ఉంది.

# పాండ్యాకు మ్యాచ్ ఫీజులో భారీ కోత.. ఒక డీమెరిట్ పాయింట్..!



ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో నాయకుడిగా, ఆటగాడిగా దారుణంగా విఫలమైన హార్దిక్ పాండ్యా ఉల్లఘించినందుకు అతడు మ్యాచ్ ఫీజులో 10 శాతం కోల్పోనున్నాడు. మ్యాచ్ సమయంలో క్రికెట్ వస్తువులు(బ్యాట్, బంతి, వికెట్లు, గ్లోవ్స్, బెయిల్స్) పట్ల దురుసుగా ప్రవర్తించినందుకు అతడికి రిఫరీ రాజీవ్ సేథ్ జరిమానా విధించాడు.అసలేం జరిగిందంటే.. ఈడెన్ గార్డెన్స్‌లో బుధవారం కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ ఢీకొన్నాయి. కోల్‌కతా ఇన్నింగ్స్ సమయంలో 10వ ఓవర్ వేసిన పాండ్యా.. నాలుగో బతికి రనప్ కోసం నడుచుకుంటూ వెళ్తూ చేతితో బెయిల్స్‌ను నెట్టేస్తున్నట్టు బలంగా తాకాడు. దాంతో, అవి కిందపడిపోయాడు. అతడి చర్యను తీవ్రంగా పరిగణించిన పాండ్యాను విచారణకు పలిచాడు రిఫరీ రాజీవ్ సేథ్.ఐపీఎల్ నియమావళిలోని ఆర్టికల్ 2.2ను పాండ్యా ఉల్లంఘించాడని రిఫరీ తెలుపగా.. తాను నేరం చేశానని ముంబై కెప్టెన్ అంగీకరించాడు. దాంతో, రిఫరీ అతడికి మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధించాడు. ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించాడు. కోల్‌కతా చేతిలో ఘోర ఓటమి అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీజన్ ఆసాంతం పేలవ ఫీల్డింగ్ తమ కొంపముంచిందని పాండ్యా తెలిపాడు. రాజస్థాన్ రాయల్స్‌తోఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ 19వ సీజన్‌లో అనూహ్య తడబాటుతో ప్లే ఆఫ్స్ నుంచి నిష్క్రమించింది. లీగ్ దశను హ్యాట్రిక్ విజయాలతో ముగిద్దావనుకుంటే కోల్‌కతా నైట్ రెడర్స్ ముంబైని దెబ్బకొట్టింది. ఈడెన్ గార్డెన్స్‌లో హార్దిక్ పాండ్యా బృందాన్ని 147కే నిలువరించిన కేకేఆర్ స్వల్ప లక్ష్యాన్ని 18.5 ఓవర్లలోనే ఛేదించి నాకౌట్ అవకాశాల్ని మెరుగు పరచుకుంది. చివరి లీగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో మే 24న ముంబై తలపడనుంది.

# 30 ఏళ్ల క్రితం నేను.. ఇప్పుడు డిప్యూటీ సీఎం హోదాలో తమ్ముడు: మెగా 158 లాంచ్‌లో చిరంజీవి ఎమోషనల్

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం వీవస్థు158 పూజా కార్యక్రమాలతో గురువారం నాడు అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, 30 ఏళ్ల క్రితం నాటి ఒక మధురమైన జ్ఞాపకాన్ని గుర్తుచేసుకుని ఎమోషనల్ అయ్యారు.ఈ రోజు కళ్యాణ్ బాబుకి, తనకు మధ్యలో క్లాప్ కనిపిస్తుంటే.. 30 సంవత్సరాల క్రితం "అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి" సినిమా సమయంలో ఇదే సీన్ రివర్స్‌లో జరిగిన సందర్భం గుర్తుకు వస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ అంత టైమ్ తీసుకుని వచ్చి, తన 158వ సినిమా ముహూర్తంలో పాల్గొని క్లాప్ ఇచ్చి యూనిట్ సభ్యులందరినీ



ఆనందపరిచినందుకు థాంక్యూ చెబుతూ 'లవ్ యూ కళ్యాణ్' అని చిరంజీవి ట్వీట్ చేశారు. సరిగ్గా 1996లో పవన్ కళ్యాణ్ డెబ్యూ ఫిల్మ్ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ప్రారంభోత్సవంలో తమ్ముడి సినిమాకు అన్నగా చిరంజీవి క్లాప్ కొట్టగా, ఇప్పుడు దాదాపు 30 ఏళ్ల తర్వాత సీన్ రివర్స్ అవుతూ పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం హోదాలో వచ్చి అన్నయ్య సినిమాకు క్లాప్ కొట్టడం మెగా అభిమానులకు కనులవిందుగా మారింది. ఈ పూజా కార్యక్రమానికి పవన్ కళ్యాణ్‌తో పాటు నాగబాబు కూడా హాజరవడంతో మెగా త్రయం ఒకే వేదికపై సందడి చేసింది. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి–బాబీ కాంబోలో వస్తున్న ఈ చిత్రాన్ని ఖఎచీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సంస్థకు ఇదే తొలి తెలుగు సినిమా కావడం విశేషం.

# 'పెద్ది'లో ఢిల్లీ ఎపిసోడ్ హైలైట్.. 'ఉప్పెన' కంటే 100 రెట్లు షాకింగ్ ట్విస్టులు: రామ్ చరణ్

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి చిత్ర బృందం వినూత్నంగా ప్రమోషన్స్ నిర్వహిస్తోంది. తాజాగా రామ్ చరణ్, బుచ్చిబాబు కలిసి కార్ డ్రైవ్ చేస్తూ చేసిన ప్రత్యేక ఇంటర్వ్యూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఇంటర్వ్యూలో దర్శకుడు బుచ్చిబాబు.. "సినిమాలో మీకు అత్యంత ఇష్టమైన ఎపిసోడ్ ఏది?" అని ప్రశ్నించగా, రామ్ చరణ్ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సినిమాలో వచ్చే ఢిల్లీ ఎపిసోడ్ తనకు ఎంతో ప్రత్యేకమని, కథలో అదే కీలక మలుపులకు కేంద్రబిందువుగా నిలుస్తుందని తెలిపారు.



ఈ ఎపిసోడ్‌లో వచ్చే ట్విస్టులు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయని చరణ్ పేర్కొన్నారు. అంతేకాకుండా, బుచ్చిబాబు తొలి చిత్రం ఉప్పెన క్లైమాక్స్‌తో దీనిని పోల్చుతూ.. "ఉప్పెనలోని ట్విస్ట్ కంటే 100 రెట్లు ఎక్కువ షాకింగ్ మూమెంట్స్ ఢిల్లీ ఎపిసోడ్‌లో ఉంటాయి" అని వ్యాఖ్యానించారు. రామ్ చరణ్ చేసిన ఈ వ్యాఖ్యలతో పెద్ది చిత్రంపై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా క్లైమాక్స్, కథలోని మలుపులు ప్రేక్షకులకు ఊహించని అనుభూతిని ఇవ్వబోతున్నాయనే చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. సినిమా విడుదలకు ముందే ఈ స్థాయిలో హైప్ రావడంతో పెద్ది బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాల్సి ఉంది.మరోవైపు పెద్ది ట్రైలర్ కొద్ది రోజుల క్రితం విడుదల కాగా, ఈ కట్‌కు కొంత మిక్స్‌డ్ టాక్ రాగా మరో ట్రైలర్ రిలీజ్ చేస్తారనే ప్రచారం సాగుతోంది. ఇక భోపాల్‌లో రెహమాన్ మ్యూజికల్ ఈవెంట్ భారీ ఎత్తున నిర్వహించనున్నారు. ఇదే ఈవెంట్‌లో స్పెషల్ సాంగ్ రిలీజ్ చేయనున్నారు. అదే రోజు మరో ట్రైలర్ రిలీజ్ చేయనున్నారనే ప్రచారం కూడా జరుగుతుంది. దీనిపై క్లారిటీ రావలసి ఉంది. వృద్ధి సినిమాస్
బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించారు.

# ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త రికార్డు.. కాంగ్రెస్, బీజేపీలను దాటేసిన 'కాక్రోచ్ జనతా పార్టీ'!

భారతదేశ సోషల్ మీడియా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒక వినూత్న డిజిటల్ విప్లవం నడుస్తోంది. కేవలం ఒక కామెంట్ వలన ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ అనే రాజకీయ ఉద్యమం, కేవలం నాలుగైదు రోజుల్లోనే కాంగ్రెస్, బీజేపీ వంటి దేశంలోని అతిపెద్ద అధికారిక రాజకీయ పార్టీల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్యను దాటేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో బీజేపీకి సుమారు 8.7 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా, కాంగ్రెస్‌కి 13.2 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు. అయితే ఈ రెండింటిని దాటేసి 13.6 మిలియన్ ఫాలోవర్లతో దూసుకుపోతోంది ఈ కాక్రోచ్ జనతా పార్టీ.ఇటీవల ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగాలు లేక సమాజంలో సరైన స్థానం దొరకని కొందరు యువకులు సోమరిపోతులుగా, బొద్దింకలుగా, సమాజ పరాన్నజీవులుగా మారిపోతున్నారని, వారంతా జర్నలిస్టులు,




ఆర్‌టీఐ కార్యకర్తలు, సోషల్ మీడియా ముసుగులో వ్యవస్థలపై దాడులు చేస్తున్నారంటూ కామెంట్లు చేశాడు. అయితే దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, అవినీతి, రుపాయి పతనం, ఇంధన ధరలు, పేపర్ లీకేజీల సమస్యలతో ఇప్పటికే తీవ్ర అసంతృప్తితో ఉన్న యువతకు ఈ వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయి. ఇక వ్యవస్థ తమను బొద్దింకలుగా చూస్తే, ఆ బొద్దింకలన్నీ ఏకమైతే ఎలా ఉంటుందో చూపిస్తామంటూ అభిజీత్ దిప్కే అనే వ్యక్తి ఈ 'కాక్రోచ్ జనతా పార్టీ'ని స్థాపించాడు. దీంతో ఈ పార్టీని స్థాపించి సోషల్ మీడియాలో జాయిన్ అయితే కొద్ది గంటల్లోనే ఈ పార్టీకి విపరీతమైన మద్దతు లభించింది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌తో పాటు, ఎక్స్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియాలలో ఈ పార్టీకి దూసుకుపోతుంది.మరోవైపు ఇది కేవలం ఫన్ కోసం పెట్టిన పార్టీలా కనిపిస్తున్నా, దేశంలోని నిరుద్యోగం, నీట్ పేపర్ లీకేజీలు, పరీక్షల కుంభకోణాలపై యువత నిరసనను తెలియజే యడానికి 5 ముఖ్యమైన డిమాండ్లను తెరపైకి తెచ్చింది. జడ్జీలకు పదవీ విరమణ తర్వాత ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు కల్పించ కూడదని, పార్టీలు మారే ప్రజాప్రతినిధులపై సుదీర్ఘకాలం పాటు ఎన్నికల నిషేధం విధించాలని, తాము కూడా ఆర్‌టీఐ పరిధిలోకి వస్తామని, పార్లమెంట్‌లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు తప్పుడు వార్తలు ప్రచారం చేసే మీడియా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ పార్టీ డిమాండ్ చేస్తోంది.

# ఆ రోజు కోర్టులో ఏం జరిగింది?.. మైఖేల్ జాక్సన్‌పై నెట్‌ఫ్లిక్స్ సంచలన డాక్యుమెంటరీ.. ట్రైలర్ విడుదల

ప్రముఖ పాప్ ఐకాన్ మైఖేల్ జాక్సన్‌పై వచ్చిన పిల్లల లైంగిక వేధింపుల ఆరోపణలు, ఆ తర్వాత జరిగిన సంచలన కోర్టు విచారణ ఆధారంగా రూపొందించిన 'మైఖేల్ జాక్సన్: ది వర్డిక్ట్' అనే సరికొత్త డాక్యు–సిరీస్ ట్రైలర్‌ను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన 2005 నాటి ఈ కోర్టు విచారణ నేపథ్యంలో మొత్తం మూడు భాగాలుగా ఈ డాక్యు–సిరీస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.ఈ సిరీస్‌లో అప్పట్లో కోర్టు గదిలో ఉన్న కీలక వ్యక్తుల సాక్ష్యాల ఆధారంగా విచారణ లోపలి కథను చూపించబోతున్నారు. ప్రాసిక్యూషన్ మరియు డిఫెన్స్ రెండు వైపుల వాదనలను వినిపిస్తూ, విచారణను ప్రత్యక్షంగా చూసిన జ్యూరీ సభ్యులు, ప్రత్యక్ష సాక్షులు, ఆరోపణలు చేసిన




బాధితులు మరియు జాక్సన్‌ను సమర్థించిన వారి నిజమైన ఇంటర్వ్యూలను ఇందులో పొందుపరిచారు. అప్పట్లో కోర్టు రూమ్‌లోకి కెమెరాలకు అనుమతి లేకపోవడంతో, ఆ మూసి ఉన్న తలుపుల వెనుక అసలు ఏం జరిగిందో ప్రపంచానికి స్పష్టంగా చూపించడమే ఈ సిరీస్ లక్ష్యమని దర్శకుడు నిక్ గ్రీన్ తెలిపారు. ఇటీవల థియేటర్లలో విడుదలైన మైఖేల్ జాక్సన్ బయోపిక్ సినిమా 'మైఖేల్' ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లతో దూసుకుపోతున్న తరుణంలో, నెట్‌ఫ్లిక్స్ ఈ సంచలన తీసుకురావడం విశేషం.

# మళ్లీ పవన్ కళ్యాణ్‌కి దగ్గరైన బండ్ల గణేష్ .. 'మెగా 158' వేదికపై వైరల్ అయిన సన్నివేశాలు

టాలీవుడ్ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ పేరు వినగానే చాలా మందికి ముందుగా గుర్తొచ్చేది ఆయనకు పవన్ కళ్యాణ్‌పై ఉన్న అభిమానమే. అనేక సందర్భాల్లో పవన్ కళ్యాణ్‌పై తన ప్రేమని బహిరంగంగానే వ్యక్తం చేసిన బండ్ల గణేష్, "మై గాడ్ ఈజ్ పవన్ కళ్యాణ్" అంటూ ఇచ్చిన స్పీచ్‌లు సోషల్ మీడియాలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాయి. ఒకప్పుడు పవన్ కళ్యాణ్–బండ్ల గణేష్ మధ్య మంచి అనుబంధం ఉండేది. పవన్ హీరోగా బండ్ల నిర్మాణంలో తీన్‌మార్, గబ్బర్ సింగ్ వంటి చిత్రాలు రూపొందాయి. ముఖ్యంగా గబ్బర్ సింగ్ విజయం తర్వాత వీరిద్దరి స్నేహం మరింత బలపడిందనే అభిప్రాయం ఉండేది.అయితే గత కొంతకాలంగా ఇద్దరి మధ్య దూరం పెరిగిందనే చర్చ సినీ వర్గాల్లో వినిపించింది. పవన్ సినిమా ఈవెంట్లలో బండ్ల గణేష్ కనిపించకపోవడం, ఇద్దరూ కలిసి బహిరంగంగా కనిపించకపోవడం వంటి కారణాలతో ఈ ప్రచారం మరింత బలపడింది.



ఇప్పుడు చాలా రోజుల తర్వాత ఇద్దరూ ఒకే వేదికపై కనిపించడం ఆసక్తికరంగా మారింది. చిరంజీవి హీరోగా దర్శకుడు కేఎస్ రవీంద్ర తెరకెక్కిస్తున్న మెగా 158 చిత్రం పూజా కార్యక్రమాలు తాజాగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదే కార్యక్రమానికి బండ్ల గణేష్ కూడా హాజంయ్యారు.ఈ సందర్భంగా చిరంజీవి, పవన్ కళ్యాణ్ మధ్యలో నిలబడి బండ్ల గణేష్ ఫోటోలు దిగారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ బండ్ల గణేష్ భుజంపై చేయి వేసి ఆప్యాయంగా మాట్లాడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. చిరంజీవి కూడా అతనితో సరదాగా మాట్లాడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వీడియోలు, ఫోటోలు నెట్టింట విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. దీంతో "పవన్ -- బండ్ల బాండింగ్ మళ్లీ చర్చించుకుంటున్నారు.

# 'డ్రాగన్' మూవీ క్రేజీ అప్‌డేట్.. ఎన్టీఆర్ తమ్ముడిగా బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ గుప్తా!



జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్–ఇండియా యాక్షన్ ఎపిక్ 'డ్రాగన్' సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఒక కీలకమైన పాత్ర కోసం మొదట మలయాళ స్టార్ హీరో టోవినో థామస్‌ను అనుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు చాలా ఎక్కువ రోజులు కాల్‌షీట్స్ కేటాయించాల్సి రావడం, దానివల్ల తన మిగతా మలయాళ ప్రాజెక్టులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో టోవినో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోగా.. అతడి పోషించే పాత్రలో బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ గుప్తా నటించినట్లు తెలుస్తుంది. 'జుబిలీ', 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' వంటి వెబ్ సిరీస్‌లతో మెప్పించిన సిద్ధాంత్ గుప్తా ఈ చిత్రంతోనే టాలీవుడ్‌లోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు.ఈ చిత్రంలో సిద్ధాంత్ గుప్తా 'బాబీ సర్కార్' అనే పాత్రలో కనిపించబోతుండగా.. ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీ 'వజీర్' (ముఖ్య సూత్రధారి)గా వ్యవహ రించే ఈ క్యారెక్టర్, సినిమాలో ఎన్టీఆర్ పోషిస్తున్న 'లూగర్' అనే పాత్రకు సోదరుడిగా ఉంటుందని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ కనిపించబోతున్నారు.

# రెండు ఓటీటీల్లో ఒకేసారి.. అన్‌కట్ వెర్షన్‌తో రాబోతున్న 'ధురంధర్'

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధర్ కాంబినేషన్‌లో వచ్చి బాక్సాఫీస్ వద్ద రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లతో సరికొత్త చరిత్ర సృష్టించిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఓటీటీ వేదికగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ఓవర్సీస్‌లో డిజిటల్ రిలీజై భారీ వ్యూస్‌తో దూసుకుపోతున్న ఈ క్రేజీ మూవీ సెకండ్ పార్ట్ భారతీయ ప్రేక్షకులకు త్వరలోనే అందుబాటులోకి రానుంది. జూన్ 4వ తేదీ



రాత్రి 7 గంటల నుంచి 'జియో హాట్‌స్టార్' వేదికగా 'ధురంధర్ 2' స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.అయితే ఈ నేపథ్యంలోనే భారతీయ ప్రేక్షకులకు మరో సర్ప్రైజ్‌ను ఇచ్చింది చిత్రబృందం. ఈ సినిమా మొదటి భాగానికి సంబంధించిన అన్‌కట్ వెర్షన్‌ను డిజిటల్ వేదికలపైకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. మే 22 నుంచి నెట్‌ఫ్లిక్స్, జియో హాట్‌స్టార్ రెండింటిలోనూ ఒకే రోజున ఈ అన్‌కట్ వెర్షన్ అంద ుబాటులోకి
తీసుకువస్తున్నట్లు తెలిపింది.

# అభిమాని కోరిక తీర్చిన రామ్ .. అరుదైన వ్యాధితో పోరాడుతున్న యువతి ఇంటికెళ్లి పరామర్శించిన హీరో

టాలీవుడ్‌లో స్టార్ హీరోలపై అభిమానుల ప్రేమ గురించి తరచూ కథనాలు వినిపిస్తుంటాయి. అయితే కొన్నిసార్లు అభిమానుల కోసం హీరోలు చేసే చిన్న పనులే వారిని నిజ జీవితంలో కూడా ప్రత్యేకంగా నిలబెడతాయి. తాజాగా హీరో రామ్ పోతినేని చేసిన ఓ పని ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, మాస్ పెర్ఫార్మెన్స్‌లతో ప్రేక్షకులను అలరించే రామ్, ఈసారి తన పెద్ద మనసుతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. గత 18 ఏళ్లుగా అరుదైన నరాల సంబంధిత వ్యాధి ఫ్రెడ్రిచ్ అటాక్సియాతో పోరాడుతున్న ఓ వీరాభిమాని కోరికను ఆయన స్వయంగా నెరవేర్చడం ఇప్పుడు అభిమానులను భావోద్వేగానికి గురి చేస్తోంది.తన అభిమాన హీరోను ఒక్కసారైనా కలవాలని ఆ యువతి చాలా కాలంగా



కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ విషయం తెలుసుకున్న రామ్ ఎలాంటి ప్రచారం లేకుండా నేరుగా ఆమె ఇంటికే వెళ్లి పరామర్శించారు. కొద్దిసేపు ఆమెతో మాట్లాడి ధైర్యం చెప్పడమే కాకుండా, కుటుంబ సభ్యులతో కూడా సమయం గడిపినట్లు సమాచారం. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు, నెటిజన్లు "రియల్ హీరో అంటే ఇలానే ఉండాలి" అంటూ రామ్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు.ఫ్రెడ్రిచ్ అటాక్సియా అనేది అరుదుగా కనిపించే జన్యుపరమైన నరాల బలహీనత వ్యాధి. ఈ వ్యాధి కారణంగా శరీర కదలికల సమన్వయం క్రమంగా దెబ్బతింటుంది. ముఖ్యంగా మెదడు, వెన్నుపాము, నరాల వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. దీనివల్ల నడవడంలో సమస్యలు, చేతులు కాళ్ల బలహీనత, మాట్లాడటంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంటుంది. వ్యాధి తీవ్రత పెరిగే కొద్దీ రోజువారీ జీవితం కూడా కష్టతరమవుతుంది.ఇలాంటి పరిస్థితుల్లో కూడా తన అభిమాన హీరోను కలవాలనే ఆ యువతి కోరికను తెలుసుకున్న రామ్ ఎంతో ఆప్యాయంగా స్పందించడం అభిమానులను మరింత ఆకట్టుకుంది. ఆమెతో ఫొటోలు దిగడం, చిరునవ్వుతో మాట్లాడడం వంటి దృశ్యాలు ఇప్పుడు చర్చకు దారి తీశాయి.

# క్రైమ్ థ్రిల్లర్‌గా బాబీ డియోల్ 'బందర్'.. ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్.ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే, అంతా




సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియా లంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయ నుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అను కనిపిస్తోంది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567